# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 476 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, ఆదివారం.28.09.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## జయవాడ 2010లో 4జీ, 2020లో 5జీ, 2030లో 6జీ సేవలు వస్తాయి




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 27**

ప్రతి పదేళ్లకు ఒకసారి నూతన ఆవిష్కరణలు తోడవుతాయి. దేశంలో ప్రధాని క్వాంటమ్ మిషన్ తీసుకొచ్చారు. మొదటి క్వాంటమ్ కంప్యూటింగ్ జనవరిలో అమరావతికి వస్తుంది. సేఫ్టీ, సెక్యూరిటీ కావాలంటే క్వాంటమ్ కంప్యూటర్ అవసరం. ప్రస్తుత పరిస్థితుల్లో సైబర్ సెక్యూరిటీ చాలా అవసరం. దేశంలో గ్రీన్ హైడ్రోజన్ తీసుకొస్తుంటే.. గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ తీసుకొస్తున్నాం. రియల్‌టైమ్ డేటా కోసం ఐవోటీలు వస్తున్నాయి : సీఎం చంద్రబాబు


## హైదరాబాద్ వరద బాధితులకు అండగా నిలవండి పవన్



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 27**

హైదరాబాద్ వరద బాధితులకు అండగా నిలవాలని అభిమానులకు ఏపీ డిప్యూటీ సీఎం, సినీనటుడు పవన్ కల్యాణ్ సూచించారు. జనసేన తెలంగాణ నాయకులు, శ్రేణులకు ఈమేరకు దిశానిర్దేశం చేశారు. వరద బాధితులకు ధైర్యం చెప్పి సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. హైదరాబాద్ సహా తెలంగాణలో భారీవర్షాలు కురుస్తున్నాయని చెప్పారు. మూసీ వరదతో ఎంజీబీఎస్‌తో పాటు పరిసరాలు నీటమునిగాయని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే సహాయక చర్యలు చేపట్టిందని వివరించారు. వాతావరణ హెచ్చరికలను ప్రజలు అనుసరించాలని సూచించారు.

## ములుగు టైర్ పంక్చర్ షాపు యజమాని కుమార్తె డీఎస్పీగా ఎంపిక



**ములుగు నివాస్ న్యూస్ సెప్టెంబర్ 27**

పట్టుదల ఉండాలే కానీ లక్ష్యం సాధించాలంటే పేదరికం అడ్డు కాదని ములుగు జిల్లా మల్లంపల్లి మండల కేంద్రానికి చెందిన అల్లెపు మౌనిక నిరూపించారు. ఆమె తండ్రి సమ్మయ్య టైర్ పంక్చర్ షాపును నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. పట్టుదలతో చదువుకున్న మౌనిక తొలి ప్రయత్నంలోనే గ్రూప్-1లో విజయం సాధించారు. తెలుగులో పరీక్ష రాసిన ఆమె 315వ ర్యాంక్ సాధించారు. ప్రభుత్వం ప్రకటించిన ఫలితాల్లో డీఎస్పీగా ఎంపికయ్యారు.

## తమిళనాడు తొక్కిసలాట ఘటనపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 27**

మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన మోదీ క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం

## బీసీ రిజర్వేషన్ల జీవో విడుదల స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ఎప్పుడంటే




**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 27**

తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల జీవోను ప్రభుత్వం విడుదల చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రత్యేక జీవోను ప్రభుత్వం విడుదల చేయడం గమనార్హం. తెలంగాణ ప్రభుత్వం జీవో నెంబరు 9ను విడుదల చేసింది. ఈ జీవోలో సామాజిక న్యాయం అనే అంశాన్ని ప్రభుత్వం ప్రస్తావించింది. ఆర్టికల్ 40 ప్రకారం స్టేట్ పాలసీ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇదిలా ఉండగా.. స్థానిక సంస్థల ఎన్నికలకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమైనట్లు సమాచారం. రేపు (సెప్టెంబర్ 27, శనివారం) ఉదయం 11 గంటలకు రాష్ట్ర ఎన్నికల సంఘం సమావేశం జరగనుంది. తెలంగాణ సీఎస్, డీజీపీ, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో ఎన్నికల సంఘం సమావేశం కానుంది. శనివారం సాయంత్రం స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల చేస్తారని రాజకీయ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది.బి ఎట్టి పరిస్థితుల్లో అక్టోబర్?లో ఎన్నికలు పూర్తి చేయాలనుకుంటున్నది. ముందు ఎంపీటీసీ, తర్వాత సర్పంచ్ ఎన్నికలకు ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తున్నది. ఈ రెండు కూడా వారం రోజుల గ్యాప్?లోనూ పూర్తి చేయనున్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం సైతం ఇప్పటికే ఓటర్ల జాబితా, పోలింగ్ స్టేషన్లు, సిబ్బందికి శిక్షణ, బ్యాలెట్ బాక్సులు వంటివన్నీ రెడీ చేసుకుని.. రిజర్వేషన్ల జాబితా కోసం వెయిట్ చేస్తున్నది.

## తెలంగాణలో భారీగా ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల బదిలీలు!

### హైదరాబాద్ పోలీస్ కమిషనర్ గా ఎన్ కౌంటర్ స్పెషలిస్ట్ వీసీ సజ్జనార్!

**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 27**

హైదరాబాద్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సీపీ గా వీసీ సజ్జనార్ నియమితుల య్యారు. ప్రస్తుత సీపీ.. సీవీ ఆనంద్ హోం సెక్రెటరీగా నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది. తెలంగాణలో భారీగా ఐఏఎస్, ఐపీఎస్ లను బదిలీ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం శనివారం ప్రకటన విడుదల చేసింది.. కాగా.. గతంలో కూడా సజ్జనార్ హైదరాబాద్ సీపీగా పనిచేశారు.

ఐపీఎస్‌ల బదిలీలు ఇలా..

హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా సజ్జనార్, ఇంటెలిజెన్స్ చీఫ్‌గా విజయ్‌కుమార్, హోంశాఖ సెక్రటరీగా సీవీ ఆనంద్, ఆర్టీసీ ఎండీగా నాగిరెడ్డి, ఫైర్ డీజీగా విక్రమ్‌సింగ్, ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్‌గా రఘునందన్‌రావు, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీగా శిఖా గోయల్, గ్రేహౌండ్స్ ఏడీజీగా అనిల్ కుమార్, తోపాటు. హైదరాబాద్ క్రైమ్స్ అడిషనల్ సీపీగా శ్రీనివాసులు, హైదరాబాద్ అడిషనల్ శాంతిభద్రతల సి పి.గా తఫ్సీర్ ఇక్బాల్, వెస్ట్‌జోన్ డీసీపీగా అనురాధ, సిద్దిపేట సీపీగా విజయ్‌కుమార్, నారాయణపేట ఎస్పీగా వినీత్, ఏసీబీ జాయింట్ డైరెక్టర్‌గా సింధు శర్మ, రాజేంద్రనగర్ డీసీపీగా యోగేష్ గౌతమ్, మాదాపూర్ డీసీపీగా రీతిరాజ్ నియమితులయ్యారు. తెలంగాణ ప్రభుత్వం సురేంద్ర మోహన్,కు వ్యవసాయశాఖ బాధ్యతలు అప్పగించింది. అలాగే.. రాజన్న సిరిసిల్ల కలెక్టర్‌గా హరిత, స్పెషల్ సెక్రటరీగా సందీప్‌కుమార్ ఝా, పౌరసరఫరాల కమిషనర్‌గా స్టీఫెన్ రవీంద్ర, GAD పొలిటికల్ సెక్రటరీగా రిజ్వీ నియమితులయ్యారు.



## శాసనసభ్యులు గ్రూప్ ఫోటో అందజేశారు ముఖ్యమంత్రి




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 27**

ఈ సాయంత్రం అసెంబ్లీ సమావేశాల పిదప స్పీకర్ ఛాంబర్ లో ముఖ్య మంత్రి కి శాసన సభ్యుల గ్రూప్ ఫోటో అందచేశారు.







# యువత రాజకీయాల్లోకి రావాలి

## రామలింగం తెలంగాణ ఉద్యమకారుడు



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.మక్తల్ రేపటి లోకల్ బాడీ ఎలక్షన్లో చదువుకున్న ప్రతి యువత పోటీచేసి గ్రామాల అభివృద్ధికి చిరునామా కావాలని వారు అన్నారు స్థానిక ఎన్నికల్లో ప్రతి గ్రామంలో ఉన్న చదువుకున్న యువకులు గ్రామానికి వచ్చే నిధులు విధులు ఇతర వ్యవహారాల్లో గ్రామ ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా ఉండాలని ఆకాంక్షించారు ఎప్పుడు పుస్తకాలు పట్టుకొని ఉద్యోగాల కోసం ఆలోచన చేసి ప్రతి యువకుడు కూడా ఆలోచించాలి ఉద్యోగమే జీవితం కాదు ఉద్యోగమే ఊపిరి కాదు ఐదు సంవత్సరాలు ఒకసారి వచ్చే ఎన్నికల్లో కూడా పోటీ చేసి తమ సత్తా చాటాలని వారు పిలుపునిచ్చారు రిజర్వేషన్ల ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయి కాబట్టి చదువుకున్న ప్రతి ఒక్కరు పోటీచేసి రాజకీయ నిరుద్యోగం పూర్తిగా చదువుకున్న వారి చేతుల్లోకి వస్తే గ్రామాలు బాగుపడతాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు ఉమ్మడి నారాయణపేట జిల్లాలో వెనకబడిన ప్రాంతం ఈ ప్రాంతం నుంచి ఇప్పటికీ చదువు లేనటువంటి వ్యక్తుల ఆధిపత్యం నడుస్తా ఉంది అలాంటి అధిపత్యానికి చెక్ పెట్టాలంటే డిగ్రీలు పీజీలు చదివిన ప్రతి ఒక్కరు ఆలోచించాల్సిన సమయం వచ్చింది అందుకే చదువుకున్న ప్రతి ఒక్కరు ఓటును అమ్ముకున్న

# బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి కొండా లక్ష్మణ్ బాపూజీ. జయంతి.

## భాజపా సీనియర్ నాయకులు బిజ్వార్ మహేష్ గౌడ్



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా ఉట్కూరు మండలం బిజ్వార్. గ్రామం.బడుగు,బలహీన వర్గాల హక్కుల సాధన కోసం నిరంతరం పరితపించిన మహోన్నతుడు,స్వాతంత్ర సమరయోధుడు,తెలంగాణ ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని భాజపా సీనియర్ నాయకులు మహేష్ గౌడ్ అన్నారు.శనివారం మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో బాపూజీ 110 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం మహేష్ గౌడ్ మాట్లాడుతూ బాపూజీ మలిదశ తెలంగాణ ఉద్యమానికి తన ఇంటిని,ఆస్తులను దానం చేశారని,స్వాతంత్ర పోరాటం,నిజాం నిరంకుశ వ్యతిరేక ఉద్యమం,ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఐదు దశాబ్దాలుగా అలుపెరుగని కృషి చేశారని కొనియాడారు.90 ఏళ్ల వయసులోను తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించారని అందుకుగాను జాతీయస్థాయిలో ఇచ్చే భారతరత్న అవార్డుల మాదిరిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా తెలంగాణ రత్న అవార్డు నెలకొల్పి మొదటి అవార్డు బాపూజీకి ఇచ్చి గౌరవించాలని ఆయన డిమాండ్ చేశారు.యువత కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను ముందుకు తీసుకుపోతూ వారి ఆశయ సాధనకు పాటుపడాలని మహేష్ గౌడ్ కోరారు.ఈ కార్యక్రమంలో భాగంగా నాయకులు సి.అశోక్ కుమార్,పోలీస్ చెన్నారెడ్డి, ఎం.నరేష్,గుడిసిరాజు,బాల్ చందర్,సిఆర్పి వాకిటి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అనుగొండ గ్రామంలో పాడు బడిన మిద్దె కూలి బాలుడు మృతి



నివాస్ న్యూస్ ప్రతినిధి.నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం అనుగొండ గ్రామం. పాడుబడిన మిద్దె కూలి బాలుడు మృతిచెందిన ఘటన మక్తల్ మండలం అనుగొండలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ఆదిత్య.10.తోటి స్నేహితులతో కలిసి ఆడుకుంటూ ఒక పాడుబడిన ఇంట్లోకి వెళ్ళాడు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఆ పెంకుల కప్పు కూలి బాలుడిపై పడింది. బాలుడికి తీవ్ర గాయాలుకాగా హాస్పిటల్కు తరలిస్తుండగా మార్గం మధ్యలో మరణించాడు. దీంతో గ్రామంలో విషాదఛాయలు చోటుచేసుకుంది.

# శనివారం శామీర్‌పేట్ మండలంలోని ఐటిఐ కాలేజీలో కలెక్టర్ రిబ్బన్ కట్ చేసి ఎటిసి సెంటర్‌ను ప్రారంభించారు కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి





**నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సెప్టెంబర్ 27**

నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఎటిసి (అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్) సెంటర్లను ఏర్పాటు చేసిందని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి తెలిపారు.శనివారం శామీర్‌పేట్ మండలంలోని ఐటిఐ కాలేజీలో కలెక్టర్ రిబ్బన్ కట్ చేసి ఎటిసి సెంటర్‌ను ప్రారంభించారు. అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించి మిషనరీలకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "మీ లోని నైపుణ్యాన్ని, సామర్థ్యాన్ని వెలికి తీయడం ద్వారా భవిష్యత్తు నిర్మాణం జరుగుతుంది. కేవలం థియరీ నాలెడ్జ్ కాకుండా ప్రాక్టికల్ నాలెడ్జ్ పెంపొందించుకోవాలి. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా ఆవిష్కరణలు చేయాలని, భయాన్ని వదిలి ధైర్యంగా ఇంటర్వ్యూలలో సమాధానాలు చెప్పేలా మిమ్మల్ని మీరు తీర్చిదిద్దుకోవాలి" అని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు చదివే అంశాలపై ఎక్కువ విశ్లేషణ చేస్తే కొత్త ఆలోచనలు వస్తాయని, వాటిని చర్చించడం ద్వారా పూర్తి అవగాహన ఏర్పడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఉద్యోగం పొందడమే కాకుండా పదిమందికి ఉపాధి కల్పించే స్థాయిలో ఆలోచించాలని యువతను ఆయన ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పనాధికారి రాధిక, ఐటిఐ ప్రిన్సిపాల్ లలిత, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో శనివారం బతుకమ్మ ఘనంగా సంబరాలు






**నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సెప్టెంబర్ 27**

జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో శనివారం బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. జిల్లా యంత్రాంగం తరపున వైద్య ఆరోగ్య, కోఆపరేటివ్, పరిశ్రమలు, సమాచార శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలో మహిళా ఉద్యోగులు, సాంస్కృతిక కళాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. తీరొక్క పూలతో అద్భుతంగా పేర్చిన పెద్ద బతుకమ్మలను సాంప్రదాయ ఆటపాటలతో ఆడుతూ వాతావరణాన్ని ఉత్సాహభరితంగా మార్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ హరిప్రియ, డిఎం / హెచ్ఓ ఉమా గౌరీ, కోఆపరేటివ్ అధికారి వెంకటరెడ్డి, సమాచార శాఖ అధికారులు నాగాంజలి, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

# గోయాజ్ జ్యూయలరీ ప్రారంభం

కాకినాడ : గోయాజ్ జ్యూయలరీ షాపు ఘనంగా శనివారం ప్రారంభం అయింది. నగరంలోని సుభాష్ రోడ్ సంస్థ 17వ బ్రాంచ్‌ను సినీతార నేహాశెట్టి జ్యోతి ప్రజ్వలన చేసి షాప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతదేశంలోనే అతిపెద్ద లగ్జరీ వెండి ఆభరణాల సంస్థగా గోయాజ్ నిలుస్తుందన్నారు. ఇక్కడ కలెక్షన్స్ చాలా బాగున్నాయని, తనకు ఎంతగానో నచ్చాయని అన్నారు. వెండి మరియు వెండి మీద బంగారం జ్యువెలరీ కేటగిరీలో కొత్త నిర్వచనాన్ని సృష్టిస్తున్న గోయాజ్ సంస్థ వేగంగా దక్షిణ భారతదేశ వ్యాప్తంగా విస్తరిస్తోందని వివరించారు. ఆభరణాలు ఎపుడూ మగువలకి అలంకరణ, సంతోషాన్ని ఇస్తున్నాయని, ఎప్పటికప్పుడు కొత్త డిజైన్లు మార్కెట్‌లోకి వస్తూనే ఉంటాయని అన్నారు. సంస్థ అధినేత రవి మాట్లాడుతూ గోయాజ్ వెండి ఆభరణాల వర్గాన్ని ఆకట్టుకోవడంతో పాటు దక్షిణ భారతదేశం అంతటా వేగంగా విస్తరిస్తోందన్నారు. 1500 చదరపు అడుగుల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న ఇది ఎల్లప్పుడూ మీతో పాటు నిలిచి ఉండే షాపింగ్ అనుభవం అని అన్నారు. సెప్టెంబర్ 27 నుంచి అక్టోబర్ 5 వరకు గొప్ప ప్రారంభ ఆఫర్‌లతో గోయాజ్ మీ ముందుకు వచ్చిందన్నారు.

# గొల్ల బుద్ధారం తండాలో తీజ్ నిమజ్జనం కార్యక్రమం

## తీజ్ చివరి రోజు పాల్గొన్న లంబాడ లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్





**భూపాలపల్లి జిల్లా సెప్టెంబర్ 27 న్యూస్**

భూపాలపల్లి జిల్లా గ్రామం గొల్ల బుద్ధారం పెద్ద తండా లో తీజ్ ఉత్సవాలు తొమ్మిది రోజులపాటు అంగరంగ వైభవంగా జరుపుకునే పండుగ ఏక్ జాత్-ఏక్ వాత్ -ఏక్ వాట్ బంజారా కుటుంబం ఒకే వేదికపై మన సంస్కృతి సాంప్రదాయాలను విశ్వవ్యాప్తిగా చేస్తూ రాష్ట్రస్థాయి జాతీయస్థాయిలో గోర్ బంజారా పవిత్ర పండుగ అయినా తీజ్ ఉత్సవాలను తీజ్ ఉత్సాహ కమిటీ అధ్యక్షులు లావుడియా గోపాల్ నాయక్ అజ్మేర ప్రభు అజ్మీర జైపాల్ సునావత్ రాజు నాయక్ లావుడియా రాము నాయక్ దాసు నాయక్ అజ్మీర గోపీనాయక్ బికన్ నాయక్ అజ్మీర సర్దార్ రతన్ నాయక్ మొదలైన వారు కమిటీ సభ్యులందరూ మహిళలు పెద్ద ఎత్తున హాజరై తీజ్ తొమ్మిది రోజులు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. చివరి రోజు భారీ వర్షం లో కూడా అమ్మాయిలు మహిళలు గ్రామ పెద్ద మనుషులు యూత్ అందరూ కలిసి వర్షమును కూడా లెక్కచేయకుండా తీజ్ బుట్టలను నిమజ్జనానికి భారీ ఎత్తున తరలివచ్చిన గ్రామ ప్రజలు ఆటపాటలతో నిమజ్జనం చేయడం జరిగింది ఇందులో ముఖ్యంగా లంబాడి లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్ గ్రామ పెద్ద మనుషులు అజ్మేర ప్రభు అజ్మీర రంజిత్ డాక్టర్ చందు జరుపుల ధన్ సింగ్ గోవర్ధన్ రామన్న మీజిత్ రామ్ ప్రతాప్ సంత్రామ్ పాండు రవి పరం నాయక్ బాబు నాయక్ లావుడియా రఘురాం ఉదయ్ సింగ్ జల్ సింగ్ బాలు నాయక్ గణపతి లావుడియా గోవర్ధన్ హేమానాయక్ సునీల్ జైపాల్ సందీప్ ఉదయ్ సింగ్ సంతోష్ జల్ సింగ్ రాజు నాయక్ కార్తీక్ సర్దార్ నవీన్ రాములు నాయక్ రాజన్న సందీప్ సంతోష్ రామ్ దాస్ లావుడియా నవీన్ రాములు అజ్మేర జగన్ గోవింద నాయక్ సమ్మయ్య అసిలాల్ రాజన్న రతన్ సింగ్ సంత్ రామ్ వసంత్ రామ్ రామన్న మొదలైన వారు పాల్గొని గొల్ల బుద్ధారం పెద్దతండలో తీజ్ ఉత్సవాలను చివరి రోజు కాబట్టి ఊరేగింపులతో నిమజ్జనం చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి సహకరించిన కాలనీ పెద్దమనుషులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్న కమిటీ సభ్యులు


# ఇండ్లు లేని పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

## మక్తల్ టౌన్ లో రూ. 15 కోట్లతో 300 ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు..



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ%శీ% తొలి విడతలో భాగంగా పలువురు లబ్ధిదారులకు.. లక్షరూపాయల బిల్లులు మంజూరు. సీఎం రేవంత్.మంత్రి వాకిటి శ్రీహరి.కు ధన్యవాదాలు తెలిపిన లబ్ధిదారులు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో మఖ్తల్ నియోజకవర్గ వ్యాప్తంగా ఇండ్లు లేని నిరుపేదలకు దాదాపు 3500 ఇందిరమ్మ ఇండ్లు కేటాయించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని పలువురు లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మక్తల్ పట్టణంలో 15 కోట్ల రూపాయలతో 300 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించగా... ఇప్పటికే పలుచోట్ల బేస్ మెంట్ పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు తొలి విడతలో భాగంగా లక్ష రూపాయలు వారి అకౌంట్లలో జమ అయ్యాయి. మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని 1,3,4,,12,13,16,వార్డులలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ ఏ. రవికుమార్, మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డ్స్ ఇందిరమ్మ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఇతర నాయకులు కలిసి.. లక్ష రూపాయలు జమ అయిన వారిని కలవగా..లబ్ధిదారులు పట్టరాని సంతోషం వ్యక్తం చేస్తూ.. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి వాకిటి శ్రీహరి గార్లకు తాము జీవితాంతం రుణపడి ఉంటామని తెలిపారు. ముఖ్యంగా మక్తల్ పట్టణవాసి, స్థానికుడైన మంత్రి వాకిటి శ్రీహరి గారి ప్రత్యేక చొరవతోనే మక్తల్ పట్టణంలో 300 ఇందిరమ్మ ఇండ్లు, నియోజకవర్గ వ్యాప్తంగా 3,500 ఇందిరమ్మ ఇండ్లను కేటాయించడం జరిగిందని, వాకిటి శ్రీహరి చూపిన చొరవకు తాము జీవితాంతం ఎంత సేవ చేసినా ఆయన రుణం తీర్చుకోలేమని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో పదేళ్లపాటు తాము పూరి గుడిసెల్లో ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తూ గడిపామని, తమకు డబల్ బెడ్ రూమ్ కేటాయిస్తామని పదేళ్లపాటు ఆశ చూపించి, చివరకు మొండి చేయి చూపారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత స్థానికుడు, మంత్రి వాకిటి శ్రీహరి చొరవతో తమకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, తొలి విడతలో భాగంగా లక్ష రూపాయలు తమ అకౌంట్లలో జమ అయ్యాయని ఆనందం వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలు అనవసరంగా ఇందిరమ్మ ఇండ్లపై లేనిపోని ఆరోపణలు చేస్తూ, బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయని కాంగ్రెస్ నాయకులు అన్నారు. బిల్లులు మంజూరు కావని, ఇండ్లు కట్టుకొని అప్పుల పాలు కావద్దని.. లబ్ధిదారులను మభ్యపెడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. అలాంటి వారి మాటలు నమ్మి మోసపోవద్దని... నూటికి నూరు శాతం కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇంటికి 5 లక్షల రూపాయలు విడతల వారీగా తప్పకుండా మంజూరు చేస్తుందని, ఇందుకు నిదర్శనమే తొలి విడతలో లక్ష రూపాయలు జమ చేశామని అన్నారు. త్వరితగతిన ఇల్లు పూర్తి చేసుకున్న వారికి వెంటనే బిల్లులు మంజూరు చేస్తామని భరోసా ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు తో మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల పక్షపాతమని, పేదల సంక్షేమానికి కాంగ్రెస్ అధిక ప్రాధాన్యత ఇస్తుందని రుజువైందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కట్ట సురేష్ కుమార్ గుప్తా, గోలపల్లి నారాయణ, వల్లంపల్లి లక్ష్మణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శాలంబిన్ ఉమర్, ఫయాజ్ ,కట్ట వెంకటేష్, బోయ వెంకటేష్, ప్రవీణ్ కుమార్, గుంతల్లి శివకుమార్, టీవీ9 వెంకటేష్ ,గుంతల్లి శివకుమార్, నరసింహులు గౌడ్, అసముద్దీన్, రహీం పటేల్, సర్ఫరాజ్ , జి.రవికుమార్, జి .కొండయ్య, మిస్కిన్ నాగరాజు , కర్రెమ్ అంజప్ప ,నరసింహులు, చిన్న అంజప్ప, ఇతర నాయకులు వార్డ్ ఆఫీసర్స్ మహేశ్వరి, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ ఐటిఐలోని ఎటిసి సెంటర్‌ను లాంఛనంగా జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా ప్రారంభించారు.





నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సెప్టెంబర్ 27 మేడ్చల్ ప్రభుత్వ ఐటిఐలో ఆధునాతన సాంకేతిక కేంద్రం (ఎటిసి/అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్) ను శనివారం వర్చువల్‌గా తెలంగాణ ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ప్రారంభించారు. టాటా టెక్నాలజీస్ ఆర్థిక సాయంతో తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా నిర్మించిన 65 ఎటిసి సెంటర్లను సీఎం ప్రారంభోత్సవం చేశారు. మేడ్చల్ ఐటిఐలోని ఎటిసి సెంటర్‌ను లాంఛనంగా జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన ఆరు ట్రేడ్లకు సంబంధించిన మిషనరీల పనితీరు, ఉపాధి అవకాశాలపై బోధన సిబ్బందిని ప్రశ్నించారు. విద్యార్థుల నైపుణ్యాలను కూడా తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐటిఐ ప్రిన్సిపల్ హనుమాన్ నాయక్, బి గ్రేడ్ వైస్ చైర్మన్ మనోహర్ రెడ్డి, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, ఎమ్మార్వో భూపాల్, ఇతర ప్రముఖులు, ఐటిఐ - ఎటిసి సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు...

# మక్తల్ లో నగల దుకాణంలో భారీ చోరీ.



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా. మక్తల్ పట్టణంలోని జాతీయ రహదారిపై ఉన్న మహాలక్ష్మి బంగారు దుకాణంలో శుక్రవారం అర్ధరాత్రి చోరి జరిగింది. మూడున్నర కిలోల వెండి, తులం బంగారం, దాదాపు ఆరు లక్షల రూపాయల విలువ అని గోల్డ్ షాప్ యజమాని చెప్తున్నాడు. హైదరాబాద్ రాయచూర్ జాతీయ రహదారిపై బంగారం దుకాణం ఉన్నందున షట్టర్ తాళాలను విరగొట్టకుండా పక్క షాపు నుండి బంగారు దుకాణంలోనికి గోడ పడగొట్టి షాపులోకొచ్చి మూడు ఫీట్ల ఎత్తు ఉన్న లాకర్ రేకును కట్ చేసి అందులో ఉంచిన మూడున్నర కిలోల వెండి ఆభరణాలను.. తులం బంగారం, పక్కన ఉన్న ఫాస్ట్ ఫుడ్ షాపులో కౌంటర్లో ఉన్న మూడు వేల నగదును, రెండు షాపుల్లో సీసీ కెమెరాలు రికార్డ్ అయిన హార్డ్ డిస్క్ ను గుర్తు తెలియని వ్యక్తి పట్టుకెళ్లాడు. విషయం తెలుసుకున్న మక్తల్ పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి పరిశీలించారు. ఇటీవల మక్తల్లో జరిగిన దొంగతనాలన్నీ ఒకే రీతిగా చేయడం తీరును బట్టి చూస్తే నేరాలకు పాల్పడిన వాడు పరిసరాలు తెలిసినవాడు కానీ ఇక్కటివాడై ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.

# ఏకశిల కళాశాలలో బతుకమ్మ సంబరాలు..

## తెలంగాణ ఘనమైన సంస్కృతికి ప్రతిబింబంగా నిలిచే బతుకమ్మ పండుగ వేడుకలను వరంగల్, కొత్తవాడ, ఏకశిలా జూనియర్ కళాశాలలో అంగరంగా వైభవంగా నిర్వహించారు





**హనుమకొండ జిల్లా సెప్టెంబర్ 27,నివాస్ న్యూస్ ప్రతినిధి:-**

తీరొక్క పూలతో బతుకమ్మను అలంకరించి కళాశాల ప్రాంగణాన్ని వర్ణశోభితంగా ఆహ్లాదకరంగా, భక్తి పారవశ్యంతో సద్దుల బతుకమ్మ పండుగ వాతావరణాన్ని తలపించేలా రూపొందించారు.

విద్యార్థినులు సంప్రాదయ వస్త్రధారణలో బతుకమ్మ చుట్టూ చేరి ప్రత్యేకంగా రూపొందించిన పాటలకు నృత్యాలు చేస్తూ, బతుకమ్మను కీర్తిస్తూ వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి బతుకమ్మ పండుగను మరింత శోభను తీసుకొచ్చారు.

జానపద గేయాలు, కోలాటాలు, మన తెలంగాణ యాస, బాషా, బావుకతను కలిగిన పాటలకు కదం కలుపుతూ ప్రతి విద్యార్థిని ఒక బతుకమ్మ తలపించేలా కన్నుల పండుగగా, అద్వితీయంగా కళాశాల ప్రాంగణంతో పాటు పరిసర ప్రాంతాన్ని మన బతుకమ్మ పండుగ ఔనత్యాన్ని తెలియజేశాల కనుల విందుగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏకశిలా గ్రూప్ చైర్మన్ శ్రీ గౌరు తిరుపతి రెడ్డి గారు మాట్లాడుతూ బతుకమ్మ తెలంగాణ సంస్కృతి ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ఐకత్యకు, సంతోషానికి ప్రతీక అని ప్రతి విద్యార్థిని జేవితంలో రంగుల మయంగా, తాము నిర్దేశించుకున్న లక్ష్యాలు సాధించాలని కోరుకున్నారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్ రెడ్డి, అధ్యాపక, నాన్ టీచింగ్ బృందం పాల్గొన్నారు....

# విజయ్ కార్నర్ మీటింగ్‌లో నిర్వాహకుల నిర్లక్ష్యం




**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 27**

పోలీస్ నిబంధనలు ఉల్లంఘించిన నిర్వాహకులు 10 వేలమందికే పోలీసుల అనుమతి 50 వేలకు పైగా తరలివచ్చిన అభిమానులు ఏడు గంటలు ఆలస్యంగా వచ్చిన విజయ్ ఏడు గంటల పాటు విజయ్ కోసం ఫ్యాన్స్ పడిగాపులు

# 2025 టూరిజం ఎక్సెన్స్ అవార్డును అందుకున్న ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్




అడవి బిడ్డల ఆచారాలు అపురూప జీవన విధానాలు సజీవ సంస్కృతికి భావితరాలకు విలువైన సమాచార వేదిక భద్రాచలం ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను అద్భుతంగా తీర్చిదిద్ది పర్యాటకులను విశేషంగా ఆకర్షించినందుకు మరియు మ్యూజియంను ప్రాచర్యంలో తీసుకురావడానికి కృషి చేస్తున్నందుకు 2025 సంవత్సరానికి టూరిజం ఎక్సెన్స్ అవార్డును సీఎం చేతుల మీదుగా అందుకోవడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శనివారం నాడు ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకల్లో భాగంగా శిల్పారామం లో జరిగిన వేడుకలలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, క్రీడా శాఖ మంత్రి వాకాటి శ్రీహరి పాల్గొని సజీవ సంస్కృతికి నిలయంగా రూపుదిద్దుకున్న ట్రైబల్ మ్యూజియం గిరిజనుల ఆనాటి ఆచార సంప్రదాయాలు జీవన విధానం,పండుగలు ఉపయోగించిన పనిముట్లు అన్ని సేకరించి తరతరాలుగా వస్తున్న సంస్కృతి సాంప్రదాయాలను కళ్ళకు కట్టినట్లుగా మ్యూజియం రూపంలో పర్యాటకులు, శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానానికి వచ్చే భక్తులకు మరియు ఖండాంతరాలకు గిరిజన సంస్కృతిని తెలుసుకునే విధంగా అందుబాటులోకి తెచ్చినందుకు మరియు పాత తరం ఆదివాసి గిరిజనుల వంటకాలు పర్యాటకులు ఆస్వాదించేలా అందుబాటులో తెచ్చినందుకు పి ఓ మరియు ఏపీవో జనరల్ డేవిడ్ రాజును వారువారు ప్రత్యేకంగా అభినందించినట్లు ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల నుండి వచ్చిన అధికారులు పర్యాటకశాఖ సిబ్బంది, సిని ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీదేవి పల్లి ముర్రేడు బతుకమ్మ ఘాట్ ఏర్పాట్లు పరిశీలన





**నివాస్ న్యూస్ లక్ష్మీదేవి పల్లి**

లక్ష్మీదేవి పల్లి మండలం శ్రీనగర్ గ్రామపంచాయతీ పరిధిలోని ముర్రేడు వంతెన వద్ద బతుకమ్మ ఘాట్ ఏర్పాట్లను సీఐ రాయల వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులకు తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కే. సాబీర్ పాషా,ఉత్సవ కమిటీ సభ్యులు కోనేరు పూర్ణచంద్రరావు,శ్రీనగర్ కాలనీ మాజీ ఉపసర్పంచ్, లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షులు లగడపాటి రమేష్ చంద్,అన్వర్ పాషా, మూల్పురి ప్రసాద్,వీర చారి, ప్రవీణ్,కోడూరు రమేష్,జగన్, కాశయ్య,నరేష్,తేలిక పుల్లయ్య,పల్లపోతూ సాయి బాబా,లక్ష్మీదేవి పల్లి ఎస్ఐ రమణారెడ్డి,పంచాయతీ కార్యదర్శి వంశీ పాల్గొన్నారు.

# మానవత్వం చాటిన మంత్రి దామోదర్ రాజనర్సింహా.



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 27**

దశాబ్ద కాలంగా నిరుపయోగంగా ఉన్న రోగుల సహాయకుల (ధర్మశాల) కేంద్రం. అధికారుల నిర్లక్ష్యం పై అగ్రహం వ్యక్తం చేసిన మంత్రి, అసుపత్రి కి వచ్చే రోగుల సహాయకుల ధీన పరిస్థితి పై చలించిన మంత్రి, మంత్రి చోరవ తో కదిలిన అధికార యంత్రాంగం, నిలోఫర్ అసుపత్రిలోని ధర్మశాల భవనాన్ని (Go 3 భవనం లో 72 రూములు) స్వాధీనం చేయాలని జి హెచ్ ఎం సి కమీషనర్ కు హెల్త్ సెక్రటరి అదేశం ఆనందం తో మంత్రి దామోదర్ రాజనర్సింహా కి కృతజ్ఞతలు తెలిపిన నిలోఫర్ అసుపత్రి రోగుల సహాయకులు.

రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా హైదరాబాద్ లోని ఎంతో ప్రతిష్టాత్మక ఉస్మానియా మెడికల్ కాలేజీ లోని అనుబంద 10 టీచింగ్ అసుపత్రులలో వైద్య సేవల బలోపేతం పై వైద్య శాఖ ఉన్నతాధికారులతో వరసగా సమీక్షలు నిర్వహించారు. ఈ సమావేశంలో ఉస్మానియా మెడికల్ కాలేజీ కి అనుబంద కాలేజీ నిలోఫర్ అసుపత్రి లో ఓ పి, ఐ పి, రోగుల కు అందిస్తున్న సేవలు, ఎక్విప్ మెంట్ ఉపయోగం, రిపేర్లు, డాక్టర్లు, నర్సింగ్ స్టాప్, ఇతర సిబ్బంది, రోగులకు కనీస సౌకర్యాలు, మౌలిక సదుపాయాల కల్పన పై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమీక్షలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుండి అసుపత్రికి వచ్చే నిరుపేద కుటుంబాలకు చెందిన రోగుల సహాయకులు ఆసుపత్రి బయట చెట్ల కింద, ఆసుపత్రి రోడ్డు పక్కన ఎదురుచూపులు చూస్తూ నిలువ నీడ లేక పడుతున్న దీనగాథ పై మంత్రి దామోదర్ రాజనర్సింహా చలించిపోయారు. మానవత్వం తో వారిని అక్కున చేర్చుకోవాలని అధికారులను అదేశించారు. అసుపత్రిలో అన్ని భవనాల పరిస్థితి పై ఆరాతీసారు, నిలోఫర్ అసుపత్రి స్థలంలో రోగుల సహాయకుల కోసం జి హెచ్ ఎం సి వారి సహాకారంతో పదేళ్ళ క్రితం నిర్మించిన భవనం నిరుపయోగంగా ఉన్న సమాచారం ను మంత్రి తెలుసుకున్నారు. అధికారుల మధ్య సమన్వయం, నిర్లక్ష్యం కారణంగా గత పదేళ్ళు గా ధర్మశాల భవనాన్ని రోగుల సహాయకులకు కేటాయించకుండా నిరుపయోగంగా ఉంచడంపై మంత్రి దామోదర్ రాజనర్సింహా అధికారు

# మహబూబాబాద్ లో 28 వ తేదీన జరగబోయే లంబాడీల ఆత్మగౌరవ సభకి లంబాడ లైవ్ ఐక్యవేదిక సంపూర్ణ మద్దతు





హనుమకొండ జిల్లా సెప్టెంబర్ 27 న్యూస్ వరంగల్ ఉమ్మడి జిల్లా నుండి భారీ ఎత్తున అధిక సంఖ్యలో బంజారా నాయకులు కదలి రావాలని లంబాడా లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా రాజు నాయక్ పిలుపునిచ్చారు. మహబూబాబాద్ ఆత్మగౌరవ సభ లో రాష్ట్రంలో లంబాడీలంతా ఐక్యత చాటాలని కొంతమంది స్వార్థపూరిత నాయకులు చేస్తున్న కుట్రాలను తిప్పి కొట్టి రాష్ట్రంలో గిరిజనుల మధ్య చిచ్చురేపడానికి ప్రయత్నం చేస్తున్న కుహన నాయకులకు తగిన బుద్ధి చెప్పే విధంగా లంబాడీలు ఈ దేశ మూలవాసులని తెలియజేస్తూ మన ఆత్మగౌరవం కోసం జరుగుతున్న పోరాటంలో లంబాడీలు ఏకతాటిపై వచ్చి సభను విజయవంతం చేయాలని లంబాడా లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా రాజు నాయక్ వరంగల్ జిల్లా అధ్యక్షులు అజ్మీర వెంకటేష్ హనుమకొండ జిల్లా కోఆర్డినేటర్ భూక్య మోహన్ నాయక్ యూత్ అధ్యక్షులు కరంతోట్ తిరుపతి నాయక్ రాజు నాయక్ బిల్డర్ బోడ రాజేందర్ లకావత్ సుమన్ నాయక్ భూక్య మురళి నాయక్ గుగులోతు వెంకన్న నాయక్ శ్రీను నాయక్ కిషన్ నాయక్ హనుమంతు బిక్షపతి రాజు లక్ష్మణ్ బాలాజీ తిరుపతి బాలు నాయక్ లాలూ నాయక్ మంజీ నాయక్ అనిల్ మొదలైన వారు పాల్గొని ఆత్మగౌర సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు

# శ్రీ బంగారు మైసమ్మ తల్లి ఆలయ పున:నిర్మాణ భూమి పూజ

## ఆలయ చైర్మన్ తుడుం యాదగిరి, ప్రధాన కార్యదర్శి కుంటోల్ల సత్యనారాయణ





**నివాస్ న్యూస్ / మేడ్చల్ కీసర సెప్టెంబర్ 27**

మేడ్చల్ జిల్లా: కీసర మండల కేంద్రంలో శ్రీ బంగారు మైసమ్మ తల్లి ఆలయ పున:నిర్మాణ భూమి పూజ చేయడం జరిగింది. స్వస్తి శ్రీ చంద్రనామా శ్రీ విశ్వ వాసు నామ సంవత్సర ఆత్మీయూజ శుద్ధ పంచమి సరియకు తేరి 27-09-2025 శనివారం ఉదయం 10 గంటలకు శ్రీ బంగారు మైసమ్మ గుడి పున:నీర్మాణ పూజ చేయడం జరిగింది. ఈరోజు ఉదయం 10 గంటలకు ఊరు పెద్ద మేతరులు ఆధ్వర్యంలో భూమి పూజ ప్రారంభించారు.బంగారు మైసమ్మ ఆలయం నిర్మాణం దాతల సహాయంతో నిర్మిస్తామన్నారు. ప్రతి ఒక్కరు అమ్మవారి ఆలయం పునర్నిర్మాణం లో భాగమవ్వాలని ఆలయ చైర్మన్ తుడుం యాదగిరి, ప్రధాన కార్యదర్శి కుంటోల్ల సత్యనారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కీసర మాజీ ఎంపీటీసీ రమేష్ గుప్తా, శ్రీ సీతారామచంద్ర ఆలయ చైర్మన్ నాయకపు వెంకటేష్, జలాల్పురం సత్తిరెడ్డి , కీసర మాజీ వార్డు సభ్యులు తుడుం శ్రీనివాస్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ పన్నాల బుచ్చిరెడ్డి, రామారా%శీ% సుజాత, రాగుల రమేష్ ముదిరాజ్, పుంద్రు విష్ణు, తుడుం ఆగమయ్య, కుంటోల్ల దశరథ్, చినింగని నరసింహా, కర్రె గణేష్, చినింగని భూపాల్, మొరుగు యాదగిరి, మొరుగు దశరథ్, తుడుం రమేష్, నర్సింగ్ రావు, శ్రీహరి, భరత్, సాయికుమార్, బాలకృష్ణ, శివకుమార్, తుడుం ప్రసాద్, అర్జున్, సాయి, తుడుం బాలరాజ్, లక్ష్మణ్, వెంకటేష్, కృష్ణ, వెంకటరెడ్డి, గణేష్ చారి, ప్రవీణ్, మహేష్, రాంబాబు, పోచయ్య, యాదగిరి, ఎల్లయ్య, మధుబాబు, రాజలింగం, ప్రవీణ్, తరుణ్, విజయ్ చందర్, వెంకటేష్, కాలనీ వాసులు భక్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# విజ్ఞాన్ గ్లోబల్ జెన్ స్కూల్‌లో బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవం







నివాస్ న్యూస్ / మేడ్చల్ జిల్లా నాగారం సెప్టెంబర్ 27 ఈసీఐఎల్ నాగారం (శిల్పా నగర్)లిలోని విజ్ఞాన్ గ్లోబల్ జెన్ స్కూల్‌లో శనివారం దసరా సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. పాఠశాల ఆవరణ మొత్తం పండుగ వాతావరణంతో కళకళలాడింది. విద్యార్థులు సంప్రదాయ వేషధారణలో పాల్గొని వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా బతుకమ్మ ఆడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా, విద్యార్థులు రామాయణంలోని శ్రీరాముని విజయగాథను, అలాగే అమ్మవారి మహిషాసుర మర్ధిని రూపాన్ని ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకోవడమే కాకుండా, “సత్యం చెడుపై గెలుస్తుంది” అనే శాశ్వత సందేశాన్ని చాటాయి. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, “దసరా పండుగ మనకు ధర్మం, ధైర్యం, ఐక్యత, సానుకూల ఆలోచనలను నేర్పుతుందని, విద్యార్థులు ఈ విలువలను జీవితంలో పాటించాలని” సూచించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని పాఠశాల ఆవరణను పండుగ వాతావరణాన్ని తలపించేలా మార్చారు.


# 10, 12 తరగతులకు ఎన్ సి ఇ ఆర్ టి జాతీయ స్థాయి సర్టిఫికెట్లు



డిల్లీ/హైదర్ బాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్27 జాతీయ విద్యా పరిశోధన శిక్షణామండలి(NCERT)ఇకపై దేశవ్యాప్తంగా ఉన్న అన్ని విద్యా బోర్డులకు సమానంగా వర్తించే 10, 12వ తరగతుల సర్టిఫికెట్లను జారీ చేయనుంది. ఉన్నత విద్యా సంస్థల్లో ప్రవేశాలకు, ప్రభుత్వ ఉద్యోగాల ఎంపికకు ఇది ఉపయోగకరంగా ఉంటుందని అధికారులు తెలిపారు. కేంద్ర విద్యాశాఖ ఆధ్వర్యంలోని పాఠశాల విద్య, సాక్షరతా విభాగం ఈమేరకు ఈ-గెజిట్ నోటిఫికేషన్ని విడుదల చేసింది

# హామీలిచ్చాం...అమలు చేశాం

## టీంగా పని చేద్దాం... రాష్ట్రాన్ని అభివృద్ధి చేద్దాం
## డబుల్ ఇంజిన్ సర్కారుతోనే సంక్షేమం-అభివృద్ధి
## అక్టోబర్ 4న ఆటో డ్రైవర్ల సేవలో
## ఆటో, క్యాబ్ డ్రైవర్లు ఒక్కొక్కరికీ రూ.15 వేలు
## సూపర్ సిక్స్, మేనిఫెస్టో హామీల అమలుపై
## అసెంబ్లీలో సీఎం చంద్రబాబు



**అమరావతి నివాస్ న్యూస్ సెప్టెంబర్ 27**

డబుల్ ఇంజిన్ సర్కార్ ఉంది కాబట్టే 15 నెలల కాలంలో ఇన్ని కార్యక్రమాలను చేయగలిగాం. ప్రధాని మోదీ, పవన్ కళ్యాణ్ సహకారంతో ప్రభుత్వం అంకిత భావంతో పని చేస్తోంది. ఇదో టీం.. ఈ టీంలో ఏ ఒక్కరు తప్పు చేసినా... విఘాతం కలిగించేలా వ్యవహరించినా.. రాష్ట్రానికి చాలా నష్టం జరుగుతుంది. ఎమ్మెల్యేలు పర్సనల్ అజెండాలు పెట్టుకుని మాట్లాడితే.. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యానికి అడ్డంకి కలుగుతుంది. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి." అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. శనివారం అసెంబ్లీలో సూపర్ సిక్స్, మేనిఫెస్టో హామీల అమలుపై చర్చ జరిగింది. ఈ అంశంపై ముఖ్యమంత్రి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని ప్రారంభించనున్నట్టు సభలో సీఎం ప్రకటించారు. రాష్ట్రాభివృద్ధి విషయంలో కలిసి కట్టుగా పని చేయాలని ప్రజా ప్రతినిధులకు సీఎం దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ..."టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలు కలిసి ఎన్నికలకు వెళ్లాయి. అభివృద్ధి-సంక్షేమం-సుపరిపాలన ద్వారా రాష్ట్ర పునర్ నిర్మాణం చేస్తామని చెప్పాం. నాడు చెప్పాం.. నేడు చేసి చూపుతున్నాం. కలిసి ఉన్నాం కాబట్టే... ఇవన్నీ చేయగలుగుతున్నాం. దీన్ని ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలి. అక్టోబర్ 4వ తేదీన 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకాన్ని ప్రారంభిస్తున్నాం. ఈ పథకం కింద సొంత వాహనం కలిగిన ప్రతి ఆటో డ్రైవర్‌కు ఏడాదికి రూ.15 వేల చొప్పున అందిస్తాం. ఈ పథకానికి అర్హులుగా 2,90,234 మంది డ్రైవర్లు ఉన్నారు. ఏదైనా కారణాలతో లబ్ధిదారుల జాబితాలో అర్హులైన వారి పేరు లేకపోతే... వారి సమస్యలను పరిష్కరించి వారినీ లబ్ధిదారుల జాబితాలో చేరుస్తాం. ఆటో, క్యాబ్ డ్రైవర్లకు ఆటో డ్రైవర్ల సేవలో స్కీంను వర్తింప చేస్తాం. ఆటో డ్రైవర్ల సేవలో పథకానికి యేటా రూ.435 కోట్ల ఖర్చు అవుతుంది. గత ప్రభుత్వం రూ.12 వేలు మాత్రమే ఇస్తే కూటమి ప్రభుత్వం రూ.15 వేలు అందించేందుకు నిర్ణయించింది." అని ముఖ్యమంత్రి చెప్పారు.

ఆలోచించి పేదల సేవలో పేరు పెట్టాం

"ప్రతినెలా ఇచ్చే ఎన్టీఆర్ భరోసా పింఛన్లకు ఎంతో ఆలోచించి పేదల సేవలో అని పేరు పెట్టాం. ప్రతి నెలా ఫింఛన్లు అందించే కార్యక్రమంలో పాల్గొనడం నాకు చాలా సంతృప్తినిస్తోంది. ఎన్టీఆర్ భరోసా కార్యక్రమం కింద పెద్ద ఎత్తున ఫింఛన్లు ఇస్తున్నాం. దేశంలో మరే ఇతర రాష్ట్రంలో ఇవ్వనన్ని ఫింఛన్లను మన రాష్ట్ర ప్రభుత్వం ఇస్తోంది. గత ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఫింఛన్లను ఇవ్వకుండా వృద్ధులను ఇబ్బంది పెట్టింది. కూటమి ప్రభుత్వం వచ్చాక గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందితో ఫింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. సచివాలయాల ఉద్యోగులు పోటీ పడి తొలిరోజునే 97 శాతం ఫింఛన్ల పంపిణీని పూర్తి చేస్తున్నారు. నెలకు రూ.2745 కోట్లను ఫింఛన్లకు ఖర్చు చేస్తున్నాం. మొత్తంగా 63.50 లక్షల మందికి ఫింఛన్లను పంపిణీ చేస్తున్నాం. ఫింఛన్లు అందుకుంటున్న వారిలో 59 శాతం మంది మహిళలే ఉన్నారు. ఫింఛన్లు ఇవ్వడమే కాకుండా.. పంపిణీ ఎలా జరుగుతుందన్న అంశం మీద లబ్ధిదారుల నుంచి అభిప్రాయాలు కూడా తీసుకుంటున్నాం. ఏడాదికి రూ.32,143 కోట్లు పెన్షన్ల నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. ఏపీ తర్వాత తెలంగాణ, కేరళ రాష్ట్రాలు ఉన్నాయి. తెలంగాణలో ఏడాదికి రూ.8,179 కోట్లు, కేరళ రూ.7295 కోట్లు పెన్షన్లు కింద ఖర్చు పెడుతున్నాయి. అంటే పెన్షన్ల కోసం ఏపీ ఖర్చు పెట్టే దాంట్లో పావు వంతు ఖర్చు పెడుతున్నాయి." అని సీఎం వివరించారు.

స్త్రీ శక్తి పథకం సంతృప్తినిచ్చింది

"స్త్రీ శక్తి పథకం ద్వారా ఇప్పటి వరకు మహిళలు 8.86 కోట్ల ఉచిత ప్రయాణాలు చేశారు. స్త్రీ శక్తి వల్ల ఆర్టీసీ ఆక్యుపెన్సీ పెరిగింది. ఉచిత బస్సు స్కీంకు ఏడాదికి రూ.2963 కోట్లను ప్రభుత్వం ఖర్చు పెడుతోంది.. అయినా ఫర్వాలేదు.. ఆనందంగా ఖర్చు పెడతాం. స్త్రీ శక్తి పథకం నాకు చాలా సంతృప్తినిచ్చిన పథకం. ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు స్త్రీ శక్తి పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నారు. రాష్ట్రంలో ఉన్న 97 శాతం మందికి స్త్రీ శక్తి పథకం గురించి తెలుసు. 85 శాతం మంది స్త్రీ శక్తి పథకం అమలుపై సంతృప్తి వ్యక్తం చేశారు.స్త్రీ శక్తి పథకం అమలుతో సోషల్ గేదరింగ్ పెరిగింది. మహిళలకు ఉచిత ప్రయాణాల వల్ల డబ్బు కూడా ఆదా అయింది. ఆడబిడ్డల ఆర్థిక ఎదుగుదలకు స్త్రీ శక్తి పథకం తోడ్పడింది." అని సీఎం సంతోషం వ్యక్తం చేశారు.

తల్లికి వందనం అందని వారుంటే దరఖాస్తు చేసుకోవచ్చు

"తల్లికి వందనం పథకాన్ని సమర్థవంతంగా అమలు చేశాం. ఈ పథకానికి రూ. 10,090.74 కోట్లను ఖర్చు పెట్టాం. ఎంత మంది పిల్లలు ఉంటే.. అంత మంది పిల్లలకు తల్లికి వందనం అమలు చేశాం. ఇప్పటికీ తల్లికి వందనం పథకం ఎరికైనా అందకుంటే వారి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నాం. కొత్తగా దరఖాస్తు చేసుకున్న 2,79,720 మందికి రూ.363.64 కోట్లు అందచేస్తున్నాం. మొత్తంగా తల్లికి వందనం లబ్దిదారులు 66,57,508 మంది విద్యార్థులు ఉన్నారు. దీపం-2.0 పథకం అమలు చేశాం. నా తల్లి వంటింట్లో పడే కష్టాలను చూసి... మరే మహిళా ఆ కష్టాలు పడకూడదని ఉమ్మడి రాష్ట్రంలో దీపం పథకం పెట్టాం. ఇప్పుడు దీపం-2.0 పథకం ద్వారా ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ఇప్పటి వరకు 2.66 కోట్ల ఉచిత సిలిండర్లు మహిళలకు అందచేశాం.. దీని నిమిత్తం రూ.1718 కోట్లను ప్రభుత్వం భరిస్తోంది." అని చంద్రబాబు అన్నారు.

లక్ష్యం లక్ష మంది మహిళా పారిశ్రామికవేత్తలు

"డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలను బలోపేతం చేశాం. డ్వాక్రా మహిళలు పెద్ద ఎత్తున డబ్బులను పొదుపు చేస్తున్నారు. బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకుని తిరిగి పూర్తి స్థాయిలో చెల్లించేస్తున్నారు. డ్వాక్రా మహిళల్లో కేవలం 1 శాతం మాత్రమే ఎన్పీఏలుగా ఉన్నారంటే మహిళా శక్తి ఏంటో అర్థం చేసుకోండి. చాలా పరిశ్రమలు, చాలా మంది అప్పులు తీసుకుని ఎన్పీఏలుగా మారుతున్నారు. కానీ డ్వాక్రా సంఘాలు మాత్రం తీసుకున్న అప్పులను నిఖార్సుగా తిరిగి చెల్లిస్తున్నారు. లక్ష మంది మహిళలను పారిశ్రామిక వేత్తలుగా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. మహిళా పారిశ్రామిక వేత్తలను తయారు చేసే బాధ్యతను ఎమ్మెల్యేలు తీసుకోవాలి. ప్రతి ఎమ్మెల్యే 1000 మంది మహిళలను గుర్తించి పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేలా కృషి చేయాలి." అని సీఎం సూచించారు.

రైతు కుటుంబం నుంచి వచ్చా...రైతులను ఆదుకుంటున్నా

"అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతుకు సాయం అందిస్తున్నాం. రైతు కుటుంబం నుంచి వచ్చాను.. రైతును ఆదుకునే బాధ్యతను తీసుకున్నందుకు సంతోషంగా ఉంది. రైతుకు ఈ ప్రభుత్వం అండగా ఉంటుంది. అన్నదాత సుఖీభవ కింద రూ.20 వేలు ఇస్తామని హామీ ఇచ్చాం. గత ప్రభుత్వం రాష్ట్ర వాటా కింద రూ. 7500 ఇస్తే.. కూటమి ప్రభుత్వం రూ.14 వేలు ఇస్తోంది. మూడు విడతల్లో అన్నదాత సుఖీభవ పథకాన్ని పీఎం కిసాన్ పథకంతో జోడించి ఇస్తున్నాం. ఇప్పటి వరకు మొత్తంగా 46.86 మంది రైతులకు రూ. 3174 కోట్లను అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం అందజేశాం. ఇదే కాకుండా.. రైతులకు మరిన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం. ఇన్పుట్ సబ్సిడీ, స్పెషల్ ప్యాకేజీలు ఇస్తున్నాం. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు కేంద్ర ప్రభుత్వానికంటే మెరుగైన ప్యాకేజీని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోంది. 1.34 లక్షల మంది రైతులకు డ్రిప్ ఇరిగేషన్‌ను సబ్సిడీపై అందిస్తున్నాం. గత ప్రభుత్వం మార్కెట్ ఇన్వెన్షన్ ఫండ్ పేరుతో మోసం చేసింది. హెచ్డీ బర్లీ పొగాకు, మామిడి, కోకో, టమాట, కాఫీ తోటలు, మిరప, ఉల్లి వంటి పంటలను కొనుగోలు చేశాం. ఉల్లి రైతులను ఆదుకునేందుకు నష్టపోయిన పంటకు హెక్టారుకు రూ. 50 వేలు చొప్పున ఇస్తున్నాం. ఇందు కోసం రూ. 100 కోట్లు భరిస్తున్నాం. ధాన్యం కొనుగోళ్ల నిమిత్తం రూ. 12,858 కోట్లు ఖర్చు పెట్టాం. ఆక్వా రైతులకు రూ. 991 కోట్లు భరించి రూ.1.50 లకే విద్యుత్ ఇస్తున్నాం." అని ముఖ్యమంత్రి తెలిపారు.

ఉద్యోగాలకు మొదటి ప్రాధాన్యం

"రాష్ట్రంలోని యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పిస్తున్నాం. ఇప్పటి వరకు 4,71,574 మందికి ఉద్యోగావకాశాలు కల్పించాం. స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ ద్వారా పరిశ్రమలకు మ్యాన్ పవర్ అందించేలా చూస్తాం. ఉద్యోగాల కల్పన ప్రభుత్వానికి మొదటి ప్రాధాన్యత. 2014-19 మధ్య కాలంలో అన్న క్యాంటీన్లు పెట్టాం. తమిళనాడులో అమ్మ క్యాంటీన్లు పెడితే.. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం దాన్ని మరింత అభివృద్ధి చేసింది. కానీ ఏపీలో దౌర్భాగ్యం.. అన్న క్యాంటీన్లను రద్దు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక... అన్న క్యాంటీన్లను పునః ప్రారంభించాం. ఇప్పుడు 204 అన్న క్యాంటీన్లు ఉన్నాయి.. త్వరలో గ్రామీణ ప్రాంతాల్లో కూడా 70 అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేయనున్నాం. ఇప్పటి వరకు అన్న క్యాంటీన్ల ద్వారా 5.72 కోట్ల భోజనాలు పెట్టాం.. రూ.104 కోట్ల మేర సబ్సిడీని అందించాం. ప్రతి దేవాలయంలో అన్నదానం కార్యక్రమం చేపడతాం. రేషన్ షాపుల్లో బియ్యం, పంచదార పంపిణీ చేపడుతున్నాం. దీని కోసం రూ. 14,070 కోట్లు ఖర్చు పెడుతున్నాం. రేషన్ మాఫియాను అరికడుతున్నాం.. రేషన్ డిపోలను పునః ప్రారంభించాం." అని చంద్రబాబు అన్నారు.

ఏ రాష్ట్రంలో లేనివిధంగా ఆరోగ్య బీమా

"దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా ప్రజలందరికీ ఆరోగ్య బీమా కల్పించే విధానానికి శ్రీకారం చుట్టాం. ఈ తరహా పాలసీ మరే ఇతర రాష్ట్రంలోనూ లేదు. 1.63 కోట్ల మంది పేదలకు రూ. 25 లక్షల వరకు ఉచితంగా చికిత్సలు అందించేలా పాలసీ రూపొందించాం. మత్స్యకారుల సేవలో కార్యక్రమంలో భాగంగా ఏడాదికి వేట విరామ సమయంలో రూ.20 వేలు అందిస్తున్నాం. మత్స్యకారులకు ఇబ్బందిగా మారిన జీవో నెంబర్ 217 రద్దు చేశాం. పీఎం సూర్య ఘర్ పథకం కింద సోలార్ రూఫ్ టాప్ లు అందిస్తున్నాం. బీసీలకు సబ్సిడీ మీద, ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సోలార్ రూఫ్ టాప్ లు అందిస్తాం." అని సీఎం స్పష్టం చేశారు.

వచ్చే ఏడాది జూన్‌కు 6.15 లక్షల ఇళ్లు అందుబాటులోకి

"అందరికీ ఇళ్లు పథకంలో భాగంగా ఇప్పటి వరకు 3 లక్షల ఇళ్లు పూర్తి చేశాం. వచ్చే ఏడాది జూన్ నాటికి 6.15 లక్షల ఇళ్లను అందుబాటులోకి తెస్తాం. 2029 నాటికి ప్రతి ఒక్కరికీ ఇల్లు ఉండేలా చర్యలు తీసుకుంటాం. ఇవే కాకుండా.. మేనిఫెస్టో హామీలను చాలా వరకు అమలు చేశాం. చెత్తపన్నును రద్దు చేశాం.. రైల్వే జోన్ ఏర్పాటయ్యేలా చూశాం.. విశాఖకు పెద్ద ఎత్తున కంపెనీలు తెచ్చాం. అంగన్వాడీలకు గ్రాట్యుటీ పెంచాం."అని ముఖ్యమంత్రి తెలిపారు.

దేవుళ్లు విగ్రహాలే కదా అని హేళన చేశారు

గత ప్రభుత్వంలో రాష్ట్రంలోని చాలా దేవాలయాల్లో అపవిత్ర కార్యక్రమాలకు పాల్పడ్డారు. రామతీర్థంలో రాముని తలను తీసేశారు. అంతర్వేదిలో రథాన్ని తగులపెట్టారు. దుర్గమ్మ గుళ్లో వెండి సింహాలను దొంగిలించారు. ఇదేంటని ప్రశ్నిస్తే... విగ్రహాలే కదా వేరే విగ్రహాలు పెట్టుకోండని ఎద్దేవా చేసినట్టు మాట్లాడారు. టీటీడీలో కూడా చాలా అపచారాలు చేశారు. ఉచిత ఇసుక పాలసీని అమలు చేస్తున్నాం. ఉచిత ఇసుక పాలసీలో ఇప్పటికీ కొన్ని అంశాలు నా దృష్టికి వస్తున్నాయి. ఉచిత ఇసుకలు అక్రమాలు చోటు చేసుకోకుండా స్థానికంగా ఉండే ఎమ్మెల్యేలే చూసుకోవాలి. గత ప్రభుత్వం ఇసుకలో పెద్ద స్కాం జరిగింది. దేశంలో బెస్ట్ ఎక్సైజ్ పాలసీని తెచ్చాం. వ్యవసాయానికి ఉచితంగా తొమ్మిది గంటల విద్యుత్ అందిస్తున్నాం. ఉద్యోగులకు మొదటి తేదీనే జీతాలు చెల్లిస్తున్నాం. ఇంకా పెండింగులో ఉన్న ఉద్యోగుల సమస్యలను త్వరలో తీరుస్తాం. చెప్పిన మాటకు కట్టుబడి అన్నీ చేస్తున్నాం. పీ4లో భాగంగా స్వచ్ఛంధంగా ముందుకు రావాలని పిలుపునిచ్చాం. మొత్తంగా 99,822 మంది మార్గదర్శులు 9,68,513 బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటున్నారు. ఆర్థిక అసమానతలు తగ్గించడానికి పీ4 వేదిక. 2047 నాటికి స్వర్ణాంధ్ర సాధన దిశగా అందరూ పని చేయాలి.' అని సీఎం కోరారు.

ఊపిరి ఉన్నంత కాలం పేదల కోసమే పని చేస్తా

"ఇప్పటి వరకు 14 సార్లు తిరుమల వేంకటేశ్వరస్వామికి పట్టు వస్త్రాలు సమర్పించాను. ఎవ్వరికీ దక్కని అదృష్టం నాకు దక్కింది. పెద్ద ఎత్తున క్లైమోర్ మైన్లు పెట్టి నన్ను హతమార్చాలని చూశారు. వేంకటేశ్వర స్వామి ప్రాణభిక్ష పెట్టాడు. ఊపిరి ఉన్నంత కాలం పేదల కోసమే పని చేస్తా. పేదల కోసమే అనునిత్యం ఆలోచన చేస్తున్నాను. రాష్ట్రాన్ని పునర్ నిర్మాణం చేయడం... తెలుగు జాతిని నెంబర్-1 రాష్ట్రంగా చేయడానికి నేను పని చేస్తున్నాను... అలాగే అందరూ పని చేయాలి. అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు.

# హైదరాబాద్ జంట జలాశయాల నుంచి భారీగా నీటి విడుదల




**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 27**

మూసీ వైపు ఎవరూ వెళ్లొద్దని పోలీసులు, GHMC హెచ్చరికలు పురానాపూల్-జియాగూడ 100 ఫీట్ రోడ్ తాత్కాలికంగా మూసివేత నీటమునిగిన చాదర్‌ఘాట్, ముసారాంబాగ్ బ్రిడ్జిలు ముసారాంబాగ్ దగ్గర నిర్మాణంలో వంతెనను కూడా తాకుతూ వరద ప్రవాహంవరద నీటిలో కొట్టుకుపోయిన నిర్మాణంలో ఉన్న కొత్త వంతెన సామగ్రి చాదర్‌ఘాట్ ఓల్డ్ బ్రిడ్జిపై 6 అడుగుల మేర ప్రవహిస్తున్న వరదముసారాంబాగ్ వంతెనపై 10 అడుగుల మేర ప్రవహిస్తున్న వరద దిల్‌సుఖ్‌నగర్-అంబర్‌పేట్ మధ్య రాకపోకలు బంద్‌గోల్నాక బ్రిడ్జి పైనుంచి వాహనాల మళ్లింపు మూసీ పరివాహక బాధితులను పునరావాస కేంద్రాలకు తరలింపు.

# అవసరమైతే స్థానిక ఎన్నికలు వాయిదా వేయండి
# బీసీ రిజర్వేషన్లపై విచారణ అక్టోబర్ 8 కి వాయిదా

## మీరు ఎన్నికలు నిర్వహించినా మేం కేసు విచారిస్తం
## గవర్నర్ వద్ద బిల్లు పెండింగ్ లో ఉండగా జీవో ఎలా ఇచ్చారు
## సెక్షన్ 285ఏ సవరించి 3 నెలలు కాకుండానే జీవో ఎందుకు?
## కోర్టుల జోక్యం ఉండకూడదంటే ఎలా?
## పది రోజుల ఎన్నికలు వాయిదా వేసుకోండి
## ఆగస్టు 31న గవర్నర్ కు పంపి.. నెల తిరగక ముందే జీవో ఇస్తారా?
## మూడు నెలల పరిమితిని సుప్రీం విధించింది కదా
## బీసీ రిజర్వేషన్లపై చట్ట ప్రకారం ముందుకెళ్లండి




హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 27 హైదరాబాద్: బీసీలకు 42% రిజర్వేషన్లు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 9 పై ఇవాళ హైకోర్టులో వాడివేడి వాదనలు జరిగాయి. ప్రభుత్వం రెండు మూడు రోజుల్లో నోటిఫికేషన్ ఇచ్చేందుకు సిద్ధమవుతోందని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. గవర్నర్ వద్ద బిల్లు పెండింగ్ లో ఉండగా ప్రభుత్వం జీవో ఎందుకు ఇవ్వాల్సి వచ్చిందని బెంచ్ ప్రశ్నించింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం మూడు నెలల కాల పరిమితి ఉందని, ఆగస్టు 31న గవర్నర్ పరిశీలనకు బిల్లు పంపి నెల రోజులు కూడా కాకముందే ఎలా జీవో జారీ చేస్తారని అడ్వొకేట్ జనరల్ ను ప్రశ్నించింది. కేసు వాయిదా వేస్తే నోటిఫికేషన్ ఇచ్చే అవకాశం ఉందని పిటిషన్ తరఫు న్యాయవాది తెలిపారు. దీనిపై ఏజీ సుదర్శన్ రెడ్డిని బెంచ్ ప్రశ్నించింది. ఈ అంశంపై రాష్ట్ర శాసన సభ ఏకగ్రీవంగా తీర్మానం చేసిందని, చట్ట సభను గౌరవించాలని కోరారు. దీనిపై స్పందించిన కోర్టు గవర్నర్ కు పంపిన బిల్లుకు ఇంకా గడువు ఉందని నవంబర్ లో ఎన్నికలు నిర్వహించాలని సూచించింది. సింగిల్ బెంచ్ సెప్టెంబర్ 30 లోపు ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించిందని ఏజీ ధర్మాసనానికి తెలిపారు. కేసు విచారణను ఈ నెల అక్టోబర్ 8వ తేదీకి వాయిదా వేస్తున్నామని, అప్పటి వరకు ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వవదని సూచించింది. పది రోజుల పాటు ఎన్నికలు వాయిదా వేసుకోవాలని సూచించింది.

నవంబర్ వరకు ఆగండి

42% పెంచుకోవాలనుకుంటే నవంబర్ వరకు ఆగాలని బెంచ్ సూచించింది. గవర్నర్ ఏమీ చెప్పకుంటే ఆ బిల్లు పాస్ అయినట్టే కదా? అప్పటి వరకు ఆగాల్సిందేనని అన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వస్తే రిట్ పిటిషన్లు అడ్మిషన్ కాదు.. అప్పుడెలా..? అని బెంచ్ ప్రశ్నించింది. విచారణ సందర్భంగా పది రోజుల వరకు ఎన్నికలు ఆపగలరా..? అని ఎన్నికల కమిషన్ తరఫు న్యాయవాదిని కోర్టు ప్రశ్నించింది. తాము ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చినా మెరిట్స్ ప్రకారం విచారణ నిర్వహిస్తామని బెంచ్ తెలిపింది.

# బీసీలకు 42% శాతం రిజర్వేషన్ జీవో జారీ!




హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 27 స్థానిక సంస్థల ఎన్నికలపై తెలంగాణ ప్రభుత్వం కసరత్తు వేగవంతం చేసింది ఈ దిశగా బీసీలకు 42% శాతం రిజర్వేషన్ పై బీసీ సంక్షేమ శాఖ జీవోను శుక్రవారం సాయంత్రం విడుదల చేసింది, డెడికేటెడ్ కమీషన్ సిఫార్సు మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ జీవో నెంబర్ 9 ని విడుదల చేసింది..

రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం నవంబర్‌లో ఇంటింటి సర్వే సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కులనిర్వహిం చింది. దీని ఆధా రంగా రాష్ట్ర జనాభాలో బీసీలు 1,64,09,179 (46.25%), బీసీ ముస్లింలు 35,76,588 (10.08%), ఎస్సీలు 61,84,319 (17.43%), ఎస్టీలు 37,05,929 (10.45%), ఓసీ ముస్లింలు 8,80,424 (2.48%ం), ఇతర ఓసీలు 44,21,115 (13.31%) ఉన్నట్టు వెల్లడించింది.

సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు బీసీ రిజర్వేషన్ల స్థిరీకరణ కోసం బూసాని వెంకటేశ్వర్లు నేతృత్వంలో డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటుచేసింది. ఇంటింటి సర్వే గణాంకాలను అధ్యయనం చేసిన సదరు కమిషన్ ఈ ఏడాది ఫిబ్రవరిలో ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది.

బూసాని కమిషన్ నివేదిక ఆధారంగా విద్య, ఉపాధి, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేష న్‌ను 42 శాతానికి పెంచేం దుకు మార్చిలో రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఆ తరువాత అసెంబ్లీలో బిల్లులను ప్రవేశపెట్టి ఆమోదించింది. ఆయా బిల్లులను గవర్నర్ ఆమోదం కోసం పంపగా అక్కడ పెండింగ్‌లో ఉన్నాయి.

ఈ నేపథ్యంలో గత ఆగస్టు లోనే మరోసారి అసెంబ్లీలో బిల్లులను పాస్ చేసింది. తాజాగా రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 243-డీ(6), 243-టీ(6) ప్రకారం ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు ఉన్న అధికారాన్ని వినియోగించి తాజాగా తెలంగాణ సర్కారు బీసీలకు స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో జారీ చేసింది.

పంచాయతీరాజ్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖలు ఆ దిశగా రిజర్వే షన్ల అమలుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. బీసీల రిజర్వేషన్ పెంపుపై బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, కమిషన్ సభ్యులు, పలువు రు బీసీ సంఘాల నేతలు హర్షం వ్యక్తంచేశారు.

# హైదరాబాద్ నూతన కమిషనర్‌గా సజ్జనార్

## హోంశాఖ ప్రధాన కార్యదర్శిగా సీవీ ఆనంద్




**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 27**

తెలంగాణలో 23 మంది ఐపీఎస్ అధికారులను బదిలీలు ఈ నేపథ్యంలో హైదరాబాద్ కమిషనర్‌గా నియమితులైన సజ్జనార్.. హోంశాఖ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన ప్రస్తుత హైదరాబాద్ కమిషనర్ సీవీ ఆనంద్

# అక్టోబర్ 16న ఆంధ్రప్రదేశ్లో పర్యటించనున్న ప్రధాని మోదీ



**ఢిల్లీ/ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 27**

ప్రధాని నరేంద్ర మోదీ అక్టోబర్ 16న ఆంధ్రప్రదేశ్లోని కర్నూలు, నంద్యాల జిల్లాల్లో పర్యటించనున్నారు. ఆ రోజున శ్రీశైలం మల్లికార్జున స్వామిని ఆయన దర్శించుకోనున్నారు. అలాగే జీఎస్టీ సంస్కరణలపై కర్నూలులో నిర్వహించే రోడ్ షోలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కలిసి పీఎం మోదీ పాల్గొననున్నారు. ఈ పర్యటనలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని మోదీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు.

# ఏసీబీకి చిక్కిన మరో అవినీతికి తో మింగళం.

## రైతు నుంచి లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ఎంపీడీవో కార్యాలయం ఉద్యోగి



**మంచిర్యాల్ జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 27**

ఏసీబీ అధికారులు ఎన్ని దాడులు చేస్తే... అంత అవినీతి ప్రభుత్వ కార్యాలయంలో పెరిగిపోతూనే ఉంది. ప్రతిరోజు తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడో ఒకచోట ఒకరు ఇద్దరు అవినీతి అధికారులు ఎసిబికి పట్టుపడుతూనే ఉన్నారు. అయినప్పటికీ కాసులకు కక్కుర్తి పడ్డ అవినీతి అధికారులు మాత్రం వారికి లంచం ఇబ్బందే ఏ పని కూడా చేయడం లేదు. తప్పని పరిస్థితుల్లో బాధితులు ఏసీబీని ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రజల మంచిర్యాల జిల్లా కన్నెపల్లి ఎంపీడీవో కార్యాలయలో ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్గా పనిచేస్తున్న దుర్గ ప్రసాద్, ఓ రైతు వద్ద నుంచి పదివేల రూపాయల లంచం తీసుకుంటూ శనివారం సాయంత్రం ఏసీబీకి పట్టుబడ్డారు. ఒకవైపు ఉదయం మేడ్చల్ టౌన్ ప్లానింగ్ అధికారి రామకృష్ణారెడ్డి ఇంట్లో ఏసీబీ సోదాలు కొనసాగుతుండగానే, మంచిర్యాల జిల్లా కన్నెపల్లి ఎంపీడీవో కార్యాలయంలో ఉద్యోగిగా పనిచేస్తున్న దుర్గ ప్రసాద్ లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కడం గమనహారం.

# కొలంబియా అధ్యక్షుడి వీసా రద్దు

వాషింగ్టన్ : కొలంబియా అధ్యక్షుడు గుస్తావో పెట్రో వీసాను అమెరికా రద్దు చేసింది. పెట్రో నిర్లక్ష్య వైఖరి, రెచ్చగొట్టే చర్యల కారణంగా వీసాను రద్దు చేస్తున్నామని శనివారం ఆ దేశ విదేశాంగ శాఖ సోషల్ మీడియా ఎక్స్‌లో ప్రకటించింది. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లి సమావేశాల నిమిత్తం న్యూయార్క్ వచ్చిన పెట్రో ఐరాస కార్యాలయం వద్ద జరుగుతున్న పాలస్తీనా అనుకూల నిరసన ప్రదర్శనలో పాల్గొన్నారు.

# కరూర్ ర్యాలీలో తొక్కిసలాట ఘటన దురదృష్టకరం



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూ సెప్టెంబర్ 27**

తమిళనాడు రాష్ట్రం కరూర్ లో నటుడు, టి.వి.కె. పార్టీ అధ్యక్షులు శ్రీ విజయ్ చేపట్టిన ర్యాలీలో తొక్కిసలాట దురదృష్టకరం. ప్రాథమిక సమాచారం మేరకు ఈ దుర్ఘటనలో 33 మంది మరణించారని తెలిసి దిగ్భ్రాంతికి లోనయ్యాను. మృతుల్లో ఆరుగురు చిన్నారులు ఉండటం ఆవేదన కలిగించింది. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని తమిళనాడు ప్రభుత్వాన్ని కోరుతున్నాను. (పవన్ కళ్యాణ్) ఉప ముఖ్యమంత్రి, ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షులు, జనసేన

# విజయవాడ కనకదుర్గ ఆలయ కమిటీ నియామకం.





**విజయవాడ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 27**

దుర్గ గుడి ఆలయ బోర్డు సభ్యులుగా 16 మందిని నియమిస్తూ ప్రభుత్వ నిర్ణయం. కొద్ది రోజుల క్రితం దుర్గామల్లేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ గా బొర్రా రాధాకృష్ణ ని నియమించిన ప్రభుత్వం.

దుర్గగుడి ఆలయ కమిటీ సభ్యులుగా.....

1. అవ్వారు శ్రీనివాసరావు-విజయవాడ వెస్ట్ -బీజేపీ
2. బడేటి ధర్మారావు -విజయవాడ సెంట్రల్ -టీడీపీ
3. గూడపాటి వెంటక సరోజినీ దేవి -మైలవరం- టీడీపీ
4. జీవీ నాగేశ్వర్ రావు - రేపల్లె - టీడీపీ
5. హరికృష్ణ - హైదరాబాద్ -టీడీపీ తెలంగాణ
6. జింకా లక్ష్మీ దేవి - తాడిపత్రి - టీడీపీ
7. మన్నె కళావతి-నందిగామ -టీడీపీ
8. మోరు శ్రావణి -దెందులూరు - టీడీపీ
9. పద్మావతి ఠాకూర్ -విజయవాడ వెస్ట్ - జనసేన
10. పనబాక భూ లక్ష్మి - నెల్లూరు రూరల్ - టీడీపీ
11. పెనుమత్స రాఘవ రాజు - విజయవాడ సెంట్రల్ - బీజేపీ
12. వెలగపూడి శంకర్ బాబు - పెనమలూరు - టీడీపీ
13. సుకాశి సరిత- విజయవాడ వెస్ట్ - టీడీపీ
14. తంబాళపల్లి రమాదేవి - నందిగామ - జనసేన
15. తోటకూర వెంటక రమణా రావు - తెనాలి - జనసేన
16. అన్నవరపు వెంటక శివ పార్వతి - పెనమలూరు - టీడీపీ

# హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై పెరిగిన వాహనాల రద్దీ.



**విజయ వాడ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 27**

దసరా పండుగకు సొంతూళ్లకు వస్తున్న వారితో పెరిగిన రద్దీ. హయత్‌నగర్‌లో విజయవాడ హైవేపై ట్రాఫిక్‌జామ్. హైదరాబాద్-విజయవాడ హైవేపై కిలోమీటర్ల మేర ట్రాఫిక్‌జామ్. హైదరాబాద్-విజయవాడ మార్గంలో నెమ్మదిగా సాగుతున్న వాహనాలు.

# మూసి ముంపునకు గురయ్యే ప్రాంతాలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులకు సూచన ముఖ్యమంత్రి




హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 27 వరుసగా వర్షాలు, వరదలతో జంట జలాశయాల గేట్లు ఎత్తడం, మూసీకి వరద నీటి ప్రవాహం పెరగటంతో పరివాహక ప్రాంతాల్లో పరిస్థితిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎప్పటికప్పుడు అధికారులను అడిగి తెలుసుకున్నారు. మూసీ వెంట లోతట్టు ప్రాంతాల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ముంపునకు గురయ్యే ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట పునరావాసం కల్పించేందుకు ఏర్పాట్లు చేయాలని చెప్పారు.

అర్ధరాత్రి ఇమ్లిబన్? సమీపంలో ఎంజీబీఎస్? బస్టాండ్ చుట్టూ నీళ్లు రావటంతో అక్కడున్న ప్రయాణికులను సురక్షితంగా బయటకు తీసుకొచ్చేందుకు చేపట్టిన సహాయక చర్యలను ముఖ్యమంత్రి గారు స్వయంగా సమీక్షించారు. ఎప్పటికప్పుడు అధికారులతో ఫోన్?లో మాట్లాడి ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అక్కడి నుంచి బయటకు తీసుకు వచ్చే ఏర్పాట్లు చేశారు.

వివిధ ప్రాంతాల నుంచి ఎంజీబీఎస్?కు వచ్చే బస్సులను ప్రత్యామ్నాయ మార్గాలకు మళ్లించాలని అధికారులను ఆదేశించారు. బతుకమ్మ, దసరా పండుగల వేళ వివిధ జిల్లాలకు వెళ్లే ప్రయాణికులు ఇబ్బంది పడకుండా ఆర్టీసీ విభాగం తగిన చర్యలు చేపట్టాలన్నారు. వరుసగా రెండో రోజు కూడా హైదరాబాద్?లో భారీ వర్ష సూచన ఉండటంతో పోలీస్, ట్రాఫిక్? హైడ్రా, జీహెచ్ఎంసీ, విద్యుత్తు విభాగాలన్నీ అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి గారు సూచించారు. నగరంలో నీరు నిలిచే ప్రాంతాలు, మూసీ ప్రమాదకరంగా ప్రవహించే ప్రాంతాల్లో అధికారులు ప్రజలను హెచ్చరించేలా బోర్డులు పెట్టాలని, అటు వైపు వాహనాలు, ప్రజలు వెళ్లకుండా దారి మళ్లించాలని సూచించారు.

# ఆపరేషన్ సిందూర్ సమయంలో కూడా అందాల పోటీలు నిర్వహించాంరేవంత్ రెడ్డి

## హైదరాబాద్ అత్యంత సురక్షితమైన నగరమని నిరూపించామన్న ముఖ్యమంత్రి

## శాంతిభద్రతల విషయంలో దేశంలోనే మొదటి స్థానంలో ఉన్నామని వ్యాఖ్య

## హైదరాబాద్ అంటే ఓల్డ్ సిటీ కాదు.. ఒరిజినల్ సిటీ అన్న రేవంత్ రెడ్డి


హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 27 ఆపరేషన్ సిందూర్ సమయంలో కూడా హైదరాబాద్‌లో మిస్ వరల్డ్ పోటీలు నిర్వహించి, ఇది అత్యంత సురక్షితమైన నగరమని నిరూపించామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో రక్షణ, శాంతిభద్రతల గురించి ఆలోచించాల్సిన అవసరం లేదని, శాంతిభద్రతల విషయంలో దేశంలోనే హైదరాబాద్ మొదటి స్థానంలో ఉందని కేంద్రం ప్రకటించిందని ఆయన తెలిపారు.




శిల్పారామంలో ఏర్పాటు చేసిన 'ప్రపంచ పర్యాటక దినోత్సవం' కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణలో కొత్త టూరిజం పాలసీని తీసుకువచ్చినట్లు తెలిపారు. గోల్కొండ, రామోజీ ఫిల్మ్ సిటీ వంటి ప్రముఖ పర్యాటక ప్రాంతాలు హైదరాబాద్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. ఎకో, మెడికల్, హెల్త్ టెంపుల్ టూరిజాన్ని ప్రోత్సహించాలని నిర్ణయించినట్లు చెప్పారు.

హైదరాబాద్ అంటే ఓల్డ్ సిటీ కాదని, ఒరిజినల్ సిటీ అని ఆయన వ్యాఖ్యానించారు. ప్రపంచ ప్రఖ్యాత నగరాలతో హైదరాబాద్ పోటీ పడుతోందని ఆయన అన్నారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని ఆయన పిలుపునిచ్చారు. పెట్టుబడులు పెట్టే వారికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

# బీసీ రిజర్వేషన్ల జీవోపై తెలంగాణ హైకోర్టు కీలక వ్యాఖ్యలు



**హైదర్ బాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 27**

గవర్నర్ దగ్గర బీసీ బిల్లు పెండింగ్లో ఉండగా, మీరు జి.ఓ విడుదల చేసి, ముందుకు పోతాం అంటే ఎలా? గవర్నర్ దగ్గర బిల్లు పెండింగ్లో ఉన్నప్పుడు జీవో విడుదల చేయడం సరికాదు. రిజర్వేషన్లు 50 శాతం మించకుండా ఉండాలి అనే నిబంధన ఉంది కదా!రిజర్వేషన్ల పై అడ్వకేట్ జనరల్‌ను అనేక ప్రశ్నలు వేసిన హైకోర్టు దసరా సెలవుల తర్వాత ఈ మ్యాటర్ వినాలని హైకోర్టును కోరిన అడ్వకేట్ జనరల్ అప్పటి వరకు ఎన్నికల

నోటిఫికేషన్ ఇవ్వమని చెప్తే మ్యాటర్ మీరు చెప్పినప్పుడు వింటాం అన్న జడ్జి ప్రభుత్వాన్ని అడిగి చెప్తామన్న అడ్వకేట్ జనరల్ కొనసాగుతున్న వాదనలు.

# నేడు చివరి రోజు ఏపీ అసెంబ్లీ సమావేశాలు.




**అమరావతి నివాస్ న్యూస్ సెప్టెంబర్ 27**

మరోవైపు మండలిలో కొనసాగుతున్న ఎస్సీ చైర్మన్ వివాదం. చైర్మన్ కి క్షమాపణ చెప్పాలని మండలి కి వెళ్లే ముందు నిరసన చేయనున్న వైసిపి

## అక్టోబర్ 1 నుంచి కీలక నిబంధనలు. ఎన్ పి ఎస్, ఆధార్, యు పి ఐ లో మార్పులు



**డిల్లీ/హైదర్ బాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 27**

జాతీయ పెన్షన్ పథకం (ఎన్ పి ఐ), ఆధార్ అప్డేట్లు, ఆన్లైన్ గేమింగ్, యు పి ఐ వంటి అనేక రంగాలలో అక్టోబర్ 1 నుంచి కీలక నిబంధనలు మారనున్నాయి. లో పెట్టుబడిదారులు ఒకే పాన్ నంబర్లో బహుళ పథకాలలో పెట్టుబడి పెట్టవచ్చు. ఐ ఆర్ సి టి సి టికెట్ బుకింగ్ మొదటి 15 నిమిషాలు ఆధార్-లింక్డ్ ఖాతాలకు మాత్రమే అందుబాటులో ఉంటుంది. యూ పి.'కలెక్ట్ రిక్వెస్ట్' ఫీచర్ నిలిపివేయబడుతుంది. అలాగే, ఆధార్ సేవలకు రుసుములు పెరగనున్నాయి. ఆన్లైన్ గేమింగ్ నూ కొత్త నిబంధనలు అమలులోకి వస్తాయి.


## టి వి కె పార్టీ అధ్యక్షుడు విజయ్ సభలో తొక్కిసలాట



**హైద్రాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 27**

కరూర్‌లో నిర్వహించిన సభలో తొక్కిసలాట.. 33మంది దుర్మరణం, 50 మందికి తీవ్ర గాయాలు దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీఎం స్టాలిన్.. సహాయక చర్యలకు ఆదేశాలు.

## నేడు,రేపు తెలంగాణలోని పలు జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం



**హైదర్ బాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 27**

ఇవాళ నిర్మల్, నిజామాబాద్, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నారాయణపేట్, మహబూబ్ నగర్ జిల్లాలకు వర్ష సూచన ఆరంజ్ అలెర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, కరీంనగర్, సహా పలు జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిసే ఛాన్స్ రాష్ట్రంలో గంటకు 30-49 కిమీ వేగంతో ఈదురుగాలులు

## సిరిసిల్ల కలెక్టర్ ట్రాన్స్ఫర్ దేవునికి మొక్కులు



**సిరి జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్27**

సిరిసిల్ల కలెక్టర్ బదిలీతో అభయాంజనేయ స్వామి దేవాలయంలో మొక్కలు చెల్లించుకున్న సిరిసిల్ల పట్టణ ప్రజలు.. టపాసులు పేల్చి సంబరాలు.. ఆలయ ఆవరణలో కొబ్బరికాయలు కొట్టి మొక్కుల చెల్లింపులు.. సీఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు.. సోషల్ మీడియాలో వైరల్ గా మారిన వీడియోలు...

## జడ్పీ రిజర్వేషన్లు ఖరారు.. జీవో విడుదల చేసిన తెలంగాణ ప్రభుత్వం




**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 27**

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల కోసం జిల్లా పరిషత్ (జడ్పీ) అధ్యక్ష స్థానాల రిజర్వేషన్లను పంచాయతీ రాజ్ శాఖ ఖరారు చేసింది. తాజాగా విడుదల చేసిన జీవో ప్రకారం.. కుల గణన సమాచారం ఆధారంగా రిజర్వేషన్లు కేటాయించారు. ఎస్ టి.లకు ములుగు, వరంగల్ ఖమ్మం నల్గొండ, ఎస్ సి.లకు , హనుమకొండ, జనగామ, జోగులాంబ గద్వాల, రాజన్న సిరిసిల్ల, ఎస్ ఆర్.డి ఆర్ ఆర్ .జిల్లాలు, బీసీలకు సిద్దిపేట, కరీంనగర్, నిజామాబాద్‌తో సహా 13 జిల్లాలు రిజర్వ్ అయ్యాయి. మిగిలిన ఎనిమిది జిల్లాలు జనరల్ కేటగిరీకి కేటాయించారు. ఈ నిర్ణయంతో ఎన్నికల ప్రక్రియ వేగం పుంజుకుంది.

## సిరిసిల్ల కలెక్టర్ పై బదిలీ వేటు

### రాష్ట్ర వ్యాప్తంగా ఆరుగురు ఐఏఎస్ ఆఫీసర్లు బదిలీ



**సిరిసిల్ల జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 27**

టీఆర్ అండ్ బీ ప్రత్యేక కార్యదర్శిగా బదిలీ అయిన సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సందీప్ కుమార్ ఝా స్థానంలో సిరిసిల్ల కలెక్టర్‌గా ఎం హరిత నియామకం అయితే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌తో సిరిసిల్ల కలెక్టర్‌కు ఏర్పడిన వివాదమే వేటుకు దారి తీసింది అంటూ వినపడుతున్న గుసగుసలు.

## గోదావరికి వరద ఉధృతి



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

రాజమహేంద్రవరం. గోదావరి నదికి మళ్లీ వరద వచ్చింది. ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాల కారణంగా తాజాగా వస్తున్న వరద పరీవాహక ప్రాంత ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. భద్రాచలం వద్ద శనివారం సాయంత్రం 4.00 గంటలకు 43 అడుగుల నీటిమట్టం నమోదయ్యింది. అక్కడ 24 గంటల క్రితం 45 అడుగులు నమోదైన విషయం విదితమే. ప్రస్తుతం 2 అడుగుల నీటిమట్టం తగినప్పటికీ అర్ధరాత్రికి ప్రవాహం పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా, తూర్పు గోదావరి, కోనసీమలోని పరీవాహక ప్రాంతాల్లో ప్రమాద ఘంటికలు మోగుతూనే ఉన్నాయి. భద్రాచలం నుంచి వస్తున్న ప్రవాహాన్ని అంచనా వేసుకుని ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా జలవనరుల శాఖ అధికారులు అప్రమత్తం అయ్యారు. సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీ వద్ద బ్యారేజీ వద్ద శనివారం సాయంత్రం 4 గంటలకు 11.70అడుగుల నీటిమట్టం నమోదైంది. 24 గంటల క్రితం ఇక్కడ 10.60 అడుగుల నీటిమట్టం నమోదైన విషయం విదితమే. కాటన్ బ్యారేజీలోని 175 గేట్ల ద్వారా 9.77లక్షల క్యూసెక్కుల మిగులు జలాలను సముద్రంలోనికి విడుదల చేస్తున్నారు. ఎగువ నుంచి వరద ఉదృతంగా రావటంతో ఆదివారం ప్రవాహ ఉధృతి మరింత పెరుగుతుందని అధికారులు అంచనా తవేస్తున్నారు. తూర్పు, పశ్చిమ, మధ్య డెల్టా కాల్వలకు 10,700 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. రాజమహేంద్రవరంలోని పాత బ్రిడ్జి వద్ద 14.23మీటర్లు నీటి మట్టం ఉంది. కొవ్వూరులోని పల్లెపాలెం, సీతానగరంలోని ములకల్లంక, రాజమహేంద్రవరంలోని బ్రిడ్జిలంకలో ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో గోదావరి వరద నీరు పోటెత్తుతుండటంతో వరద ప్రవాహం కొనసాగుతోంది. పెరుగుతున్న వరద భయంతో కోనసీమలోని వైనతేయ, వశిష్ట, గౌతమి, వద్ధ గౌతమి, నదీ పరివాహక గ్రామాల ప్రజలు భయంతో వణుకుతున్నారు. గోదావరి ఉపనదులైె 'శబరి' పొంగడంతో కోనసీమలో ముంపు భయం ఎక్కువవుతుంది.

## ఐ ఏ ఎల్ ఆధ్వర్యంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మోడల్ పరీక్షలు విజయవంతం





గుంటూరు **నివాస్ న్యూస్ ప్రతినిధి** సెప్టెంబర్ 27భారత న్యాయవాదుల సంఘం (ఐ.ఏ.ఎల్ )ఆధ్వర్యంలో ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మోడల్ పరీక్షలను నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా గుంటూరు కోర్టు ప్రాంగణంలో భారత న్యాయవాదుల సంఘం (ఐ.ఏ.ఎల్) మరియు గుంటూరు బార్ అసోసియేషన్ సంయుక్తంగా ఈ పరీక్షలను జస్టిస్ లావు నాగేశ్వరరావు మీటింగ్ హాల్ నందు విజయవంతంగా నిర్వహించడం జరిగిందని ఐ.ఏ.ఎల్ గుంటూరు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చెరుకూరి సత్యనారాయణ , దాసరి ఉమామహేశ్వరరావు లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గుంటూరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వెంగళశెట్టి శివ సూర్యనారాయణ మరియు ఐ.ఏ.ఎల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జె.నరసింహారావు ల చేతుల మీదగా మోడల్ పరీక్షల పత్రాలను రిలీజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి ఐ.ఏ.ఎల్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి పర్చూరు కుమారి నంద, రాష్ట్ర ఉపాధ్యక్షులు సిద్దా సత్యనారాయణ,

రాష్ట్ర సహాయ కార్యదర్శి గుంజి.రమేష్ లు మాట్లాడుతూ ఈ నమూనా పరీక్షలు పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న న్యాయవాదులకు ఎంతగానో ఉపయోగకరంగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఐ.ఏ.ఎల్ గుంటూరు జిల్లా కమిటీ సభ్యులు గొట్టుముక్కల దుర్గ, లక్ష్మీ తిరుపతమ్మ తదితరు న్యాయవాదులు పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి బలైన సాగర్ బాబు కుటుంబాన్ని ఆదుకోవాలని తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా- తహసిల్దార్ కి మెమో రాండం ప్రజాసంఘాలు ,వామపక్షాలు.






వినకొండ **నివాస్ న్యూస్ ప్రతినిధి** సెప్టెంబర్ 27 కారంపూడి మండలం పెద్ద కొదమగుండ్ల గ్రామ పరిధిలోని కాకాని వారి పాలెం గ్రామానికి చెందిన దళిత యువకుడు వర్ల సాగర్ బాబు కారంపూడి మండల విద్యుత్తు అధికారుల నిర్లక్ష్యం వలన విద్యుత్ షాక్కు గురై ప్రాణాపాయ స్థితి నుండి బయటపడి కాళ్లు రెండు చచ్చుబడి పూర్తి వికలాంగుడిగా మారాడని ఈ విషయం మీద విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకొని సాగర్ బాబు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గత నాలుగు నెలలుగా సంబంధిత జిల్లా కలెక్టర్ విద్యుత్ శాఖ అధికారులకు అర్జీలు ఇచ్చిన నేటికి ఎలాంటి చర్య లేకపోవడంతో గత 14 రోజుల నుండి సాగర్ బాబు తన కుటుంబం చేజర్లలో నిరవధిక దీక్షలకు కూర్చున్నారని ఆయన చేసే దీక్షలకు న్యాయమైన పోరాటానికి సంఘీభావంగా ప్రజాసంఘాలు వామపక్షాల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా అధికారుల నిర్లక్ష్యానికి నిరసనగా ఈరోజు వినుకొండ తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసి సాగర్ బాబు కుటుంబాన్ని ఆదుకోవాలని తహసిల్దారు ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించి తహసిల్దార్ కి అర్జీవడం జరిగింది ఈ కార్యక్రమంలో పిడిఎం సీనియర్ నాయకులు వై వెంకటేశ్వరరావు జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు షేక్ మస్తాన్వలి, జి రామకృష్ణ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రెడ్డి పోయిన ప్రసన్నకుమార్,

సిపిఐ ఏరియా కార్యదర్శి భూదాల శ్రీనివాసరావు ,సిపిఎం నాయకులు బొంకూరు వెంకటేశ్వర్లు, మాల మహానాడు నాయకులు విజయ్, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ నాయకులు ఫిరోజ్ ఖాన్, రైతు నాయకుడు ఘనపర్తి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సత్తెనపల్లి నియోజకవర్గంలో ఏపీయూడబ్ల్యూజి సభ్యులకు గుంటూరు లలిత సూపర్ స్పెషలిస్ట్ హాస్పిటల్ హెల్త్ కార్డులు పంపిణీ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

సత్తెనపల్లి **నివాస్ న్యూస్ ప్రతినిధి** సెప్టెంబర్ 27ఆదివారం గుంటూరు లలిత సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి యాజమాన్యం మన జర్నలిస్ట్ కుటుంబాలకు ఎంతో మేలు కలిగించే హెల్త్ కార్డులు ఇచ్చేందుకు సహృదయంతో ముందుకు వచ్చారు. పల్నాడు జిల్లాలో సుమారు 700 సభ్యత్వం కలిగిన అతి పెద్ద యూనియన్ మనది.పల్నాడులో అందరికీ హెల్త్ కార్డులు ఇచ్చే ప్రక్రియను సత్తెనపల్లి వేదికగా ప్రారంభిస్తున్నందుకు సంతోషంగా ఉంది.సత్తెనపల్లిలో జరిగే ఈ కార్యక్రమానికి సత్తెనపల్లి నియోజకవర్గం జర్నలిస్టు మిత్రులు హాజరై జయప్రదం చేయాలని ఈ కార్యక్రమం. వేదిక: కార్తీక్ రెసిడెన్సీ, సత్తెనపల్లి

సమయం: ఉదయం 10 గంటలకుముఖ్య అతిథులు: కన్నా లక్ష్మీ నారాయణ శాసనసభ్యులు సత్తెనపల్లి .కామ్రేడ్ ఐవి సుబ్బారావు రాష్ట్ర అధ్యక్షులు. మన ఆత్మీయ అతిథులు: కామ్రేడ్ ఏచూరి శివ ఎలెక్ట్రానిక్ మీడియా రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ వీ మురళి రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ నాగుల్ మీరా రాష్ట్ర సభ్యులు,మరియు సత్తెనపల్లి,

పెదకూరపాడు జిల్లా కమిటీ సభ్యులు.కామ్రేడ్ కె రాంబాబు గుంటూరు జిల్లా కార్యదర్శ పాల్గొంటారని తెలిపారు పాత్రికేయులు ఏపీ యు డబల్ జి లో నూతన సభ్యత్వం తీసుకునే వాళ్లు రేపు సత్తెనపల్లి వచ్చేటప్పుడు 200 తీసుకొని వస్తే సభ్యత్వ కార్డు ఇస్తారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు

## స్వస్థనారి సశక్తు పరివార్ అభయాన్ దేవారం పాడు లో డాక్టర్ ఆర్ శ్రీనివాస్..



రాజుపాలెం **నివాస్ న్యూస్ ప్రతినిధి** సెప్టెంబర్ 27మండలం దేవారంపాడు గ్రామంలో ముందుగా సిహెచ్ఓ ప్రియదర్శిని అందరి చేత ప్రతిజ్ఞ చేయించినారు స్వస్థనారి సశక్తు పరివార్ అభయాన్ గ్రామ పెద్దలు నరసింహ రావు నర్రా పద్మజ తెలుగుదేశం పార్టీ బిజెపి జనసేన మండల గ్రామ నాయకులు వెంకటేశ్వర్లు రామ వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తూ వారు మాట్లాడుతూ మోడీ జన్మదిన పురస్కరించుకొని మన గ్రామానికి వైద్య బృందం వచ్చి స్త్రీలకు సంబంధించిన అన్ని వ్యాధులకు పరీక్షలు చేసి చికిత్స అందిస్తారు కావున అందరు వినియోగించుకోవాలని తెలియపరిచినారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి పద్మజా మాట్లాడుతూ ఈ అవకాశాన్ని గ్రామస్తులు ఉపయోగించుకోవాలని తెలిపారు డాక్టర్ రవితేజ నాయక్ మాట్లాడుతూ తమ సేవలనుఅందరూవినియోగించుకోవాలని కోరారు డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ఆయుష్ వైద్యాధికారి మాట్లాడుతూ స్త్రీలకు సంబంధించిన వ్యాధులను వాటి నివారణ గురించి తెలియ పరిచినారు మరియు దినచర్య రుతు చర్య యొక్క ప్రాముఖ్యత తెలియపరిచి వారికి వైద్య పరీక్షలు నిర్వహించి ఆయుష్ మందులను పంపిణీ చేయడం జరిగింది. తదుపరి యోగా టీచర్ల చేత అక్కడికి వచ్చిన వారికి యోగా యొక్క ప్రాముఖ్యత మరియు యోగాసనాలు వేసి చూపించడం జరిగింది.

ఈ వైద్య శిబిరంలో 134 మంది మందికి వైద్య సేవలు అందించినట్టు డాక్టర్ ఆర్ శ్రీనివాస తెలియపరిచారు ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ వసంతరావు ప్రియదర్శిని శిరీష తేజస్విని సూపర్వైజర్ ఉషారాణి అంగన్వాడి సూపర్వైజర్ రమాదేవి ఏఎన్ఎంలు నాగమణి మస్తాన్ బి రియానా శారద సునీత లక్ష్మీ తిరుపతమ్మ రాజ్యలక్ష్మి తులసి ఆశలు సునీత మంగమ్మ సుజాత సైదమ్మ మునిరా కరీం అంగన్వాడీ టీచర్లు సూపర్వైజర్లు జీవన్ షరీఫ్ యోగా టీచర్లు వెంకటరమణ ఆయుష్ సిబ్బంది లక్ష్మీనారాయణ గ్రామ పెద్దలు పాల్గొన్నారు